తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
09 సెప్టెంబర్ 2025
పేజీలు : 8

## కాంగ్రెస్ కు క్యూ కడుతున్న
# “కారు” నేతలు

### భట్టి ఇలాకాలో భారీ చేరికలు

**అభివృద్ధిని చూసి ఆకర్షితులవుతున్న పలువురు ప్రజలు**

**సరిలేరు మీకెవ్వరు అంటున్న మధిర ప్రజలు**



**బోనకల్, సెప్టెంబర్ 08 ,(జనంసాక్షి):**
ప్రజల నాయకుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎల్లప్పుడూ ప్రజలతో పాటు ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలకు పరిష్కార మార్గం చూపించే నిజమైన జననేత గా ఉంటూ మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తూ మధిర నియోజకవర్గ ప్రజల హృదయాలలో ఆనందాన్ని నింపుతున్నాడు. ఈ సందర్భంగా మధిర నియోజకవర్గం వ్యాప్తంగా అభివృద్ధిని చూసి ఆకర్షితులవుతూ పలు పార్టీల నుంచి నేతలు కార్యకర్తలు ప్రజలు కాంగ్రెస్ లో చేరికకు భారీగా క్యూ కడుతున్నారు. సోమవారం బోనకల్ మండల వ్యాప్తంగా పలు గ్రామాల నుంచి మరీ ముఖ్యంగా బోనకల్ నుంచి పలు కుటుంబాలు హైదరాబాదులోని గాంధీభవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని భవిష్యత్తులో రాహుల్ గాంధీ ని ప్రధానిగా చేయడంలో అందరూ తమ వంతు పాత్ర నిర్వర్తించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి అయిన నాటినుండి ప్రజల కోసం తపన పడుతూ తన కలల ప్రణాలికలను అమలుపరుస్తూ రోడ్లు, మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థలు తదితర అన్ని రంగాలను సమపాళ్లలో ప్రజలకు చేరువచేస్తూ మధిర నియోజకవర్గాన్ని ఒక ప్రాంతానికే అభివృద్ధిని పరిమితం చేయకుండా అన్ని మండలాలలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ సమన్యాయం చేస్తున్నాడు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలు , రోడ్లు, రాష్ట్ర పైలట్ ప్రాజెక్టులు మధిరకు ముందుగా తెస్తూ రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా చేసేందుకు తన చాయ శక్తుల కృషి చేస్తున్నారు. ఇదంతా గమనిస్తున్న ప్రజలు భట్టి విక్రమార్కను గెలిపించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నారు. కార్యసాధకుడు, కష్టాన్ని లెక్కచేయనీ మనస్తత్వం, ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి, అభివృద్ధిలో ముందు చూపు భట్టి విక్రమార్క సొంతం. అలాగే మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క మధిర నియోజకవర్గ అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తున్నారని మిగతా 2లో

## జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులెవరు అధైర్యపడవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సూర్యాపేట జిల్లాలో సోమవారం నాటికి 640 మెట్రిక్ టన్నులలో 520 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయని,ఇంకా 120 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.నేడు అదనంగా 420 మెట్రిక్ టన్నుల యూరియా అన్ని పిఎసిఎస్, డీలర్ కేంద్రాల్లో అందుబాటులోకి వస్తుందని, దానితో కలుపుకొని మొత్తంగా 540 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు జిల్లాలో ఉంటాయని అన్నారు.రానున్న రెండు రోజుల్లో జిల్లాకు మరో 860 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా కానున్నట్లు తెలిపారు.రైతులకు సకాలంలో యూరియా అందించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని,అందువల్ల రైతులెవ్వరు ముందస్తుగా యూరియా కొనుగోలు చేసి నిల్వ చేయకూడదని కోరారు.

## మర్రిగూడ మోడల్ స్కూల్ హాస్టల్‌కు మహర్దశ..

- మోడల్ స్కూల్ మరింత మోడ్రన్ గా
- స్కూల్ అభివృద్ధికి ఎమ్మెల్యే మాస్టర్ ప్లాన్
- పభుత్వ పాఠశాలను దేవాలయాలుగా తీర్చిదిద్దాలి
- కార్పొరేట్ స్థాయిని మించి మౌలిక వసతుల కల్పన
- ఎమ్మెల్యే ఆదేశాలతో కదిలిన స్కూల్ అభివృద్ధి కమిటీ



**మర్రిగూడ, సెప్టెంబర్ 8 (జనంసాక్షి)**
మర్రిగూడ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ మోడ్రన్ గా ఉండాలని ప్రవేట్ కార్పోరేట్ స్కూల్ స్థాయికి మించి మర్రిగూడ మోడల్ స్కూల్లో మౌలిక వసతుల కల్పించడానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్కూల్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రెడీ చేశారు, పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పించాలని పదిమంది రాజకీయ నాయకులతో కమిటీని వేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో అభివృద్ధి కమిటీ సోమవారం మోడల్ స్కూల్లో మిగతా 7లో

# వాటర్ ప్లాంట్ నిర్మాణం అభినందనీయం

### గ్రామ ప్రజల దాహార్తి తీర్చడం సంతోషకరం:మినరల్ వాటర్ ప్లాంటు ను ప్రారంభిస్తున్న పటేల్ రమేష్ రెడ్డి





పెన్ పహాడ్, సెప్టెంబర్ 08 (జనం సాక్షి) :
వాటర్ ప్లాంట్ నిర్మాణం అభినందనీయమని, గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో కో హన్స్ లైఫ్ సైన్సెస్ సహకారంతో గ్రామానికి చెందిన ఎగ్గడి సత్యమయ్య నీలమ్మ కుమారుడు కోడలు వెంకటేశ్వర్లు స్వప్న దంపతులు స్తలదాతలు గత ఎనిమిది నెలల క్రితం ఉచితంగా స్థలాన్ని అందించగా ఎడవెల్లి అఖిల్ రెడ్డి ఫౌండేషన్ నేతృత్వంలో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను పటేల్ రమేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడం కొరకు ఏర్పాటుచేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను కోహన్స్ సంస్థ 12 లక్షల వ్యయ్యంతో సహకరించడం గ్రామ ప్రజలకు అదృష్టమని వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. స్వచ్ఛమైన నీటిని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సూర్యాపేటకు రెసిడెన్షియల్ స్కూల్ మంజూరి అయిందన్నారు ప్రభుత్వంతోపాటు ప్రైవేట్ సంస్థలు కూడా సహకరిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందు తాయని అన్నారు విద్య, మంచినీరు, వైద్యం కోసం తాను సహకరించడానికి సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. మిగతా 7లో



## లోక్ అదాలత్ లను వినియోగించుకోవాలి

### కె సురేష్ సీనియర్ సివిల్ జడ్జి

**కోదాడ, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):**
ఈనెల 13న జరిగే నేషనల్ లోక్ అదాలత్ ను కక్షిదారులు ఉపయోగిం చుకుని కేసులు రాజీపడాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ కోరారు.లోక్ అదాలత్ నిర్వహణ కోసం సోమవారం న్యాయవాదులతో ఏర్పాటు చేసిన సమావేశంల ఆయన ముఖ్య అదితి గా పాల్గొని మాట్లాడారు.రాజీ పడదగిన కేసులు,చెక్ బౌన్స్,ఫ్యామిలీ కేసులు,సివిల్ దావాలు అన్ని కూడా పరస్పర అవగాహన తో రాజీ పడితే ఇద్దరికి సమన్యాయం జరుగుతుందన్నారు.ఈ నెల 13న జరిగే లోక్ అదాలత్ కు న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో బార్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ,సాధు శరత్ బాబు,గట్ల నర్సింహారావు, ఈదుల కృష్ణయ్య, యడ్లపల్లి వెంకటేశ్వరరావు,సిలివేరు వెంకటేశ్వర్లు, సంపేట సుధాకర్, ఎం.రాజారాం, దావీదు, కోదూరు వెంకటేశ్వరరావు,నవీన్,చలం,ఉదారు శ్రీను, సీతారామరాజు, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు క్యూ కడుతున్న "కారు" నేతలు

మధిర ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ నందిని విక్రమార్కను అమ్మ అని ఆప్యాయంగా పిలుచుకుంటూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామం నుంచి వైరా దాకా సుమారు 5 , 6 కిలోమీటర్లు , కాలినడకన వచ్చి అక్షరాలను అభ్యసించిన ఓ సామాన్య కుర్రవాడు ఈ రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రి అయ్యాడు.దానికి అదృష్టం ఒక్కటే కారణం కాదు..ఎర్రటి ఎండలను లెక్కచేయకుండా రాష్ట్రవ్యాప్తంగా చేసిన పాదయాత్ర, ప్రజలను ఆలోచింపజేసింది.ఆ తలపాగా, పంచ కట్టు ,నడిచే విధానం జనంలో కలిసిపోయి, వారి బాధలు తెలుసుకునే పద్ధతి మరో వైయస్సార్ ను తలపించింది. సామాన్యులకు కూడా సునాయాసంగా అర్థమయ్యే రీతిలో ఆయన చేసిన ప్రసంగాలు ఆకట్టుకుంటాయి.

ఆయన కార్యదీక్ష ఢిల్లీ నాయకత్వాన్ని కూడా ఆలోచింపజేసింది, ఆకర్షించింది.మరో వైయస్సార్ మాదిరిగా ప్రజా ప్రస్థానం పేరుతో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నడిచిన నడక చారిత్రకమైనది.ఆ యాత్ర ద్వారా ప్రజా సమస్యలను అధ్యయనం చేయడం వల్లే, ప్రజలకు ఇష్టమైన పాలన అందించేందుకు విక్రమార్క బాటలు వేస్తున్నారు.

రాజకీయాల్లో ప్రజలతో మమేకమై లౌక్యంగా వ్యవహరించడంలో పేరు తెచ్చుకున్నారు.అతిరథ మహారథులుగా పేరున్న కమ్యూనిస్టు నేతలు ప్రాతినిధ్యం వహించిన మధిర గడ్డపై ,కాంగ్రెస్ జెండా ఎగరేసిన ఘనుడు బట్టి విక్రమార్క. బహుముఖ సామర్థ్యాలు కలిగిన విక్రమార్క రాష్ట్రాన్ని సమర్థవంతంగా పాలించగల ప్రజ్ఞావంతుడనేనిరూపించుకుంటున్నారు.

ఈ దేశాన్ని ఏలిన ఇందిరా గాంధీ, సోనియా ,రాహుల్ గాంధీ లకు నమ్మకమైన నాయకుడు అయ్యాడు. సాక్షాత్తు మధిర బహిరంగ సభలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ భారత్ జూడో యాత్ర అక్కడ రాహుల్ గాంధీ చేస్తే.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా చైతన్యం నింపే యాత్ర బట్టి విక్రమార్క , చేశారని ప్రకటించారు%ౌ% అంతటితో ఆగకుండా బట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిరలో తాను ప్రసంగిస్తుండడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని కూడా ఆమె లక్షలాదిమంది ప్రజల మధ్య ప్రకటించారు .

ఖమ్మంలో జరిగిన చారిత్రిక సభలో వేదికపై రాహుల్ గాంధీ ఆలింగనం చేసుకొని తనతో సమానంగా వేదిక పై ముందుకు వచ్చి లక్షలాదిమంది ప్రజలకు అభివాదం చేయడం చూశాం. కాంగ్రెస్ పార్టీలో అటువంటి స్థానం పొందటం అంత సులువైన పని కాదు%ౌ% రాష్ట్రంలో సీఎల్పీ నేతగా, ఆ తరువాత ప్రభుత్వం వచ్చాక ఉపముఖ్యమంత్రిగా ,తెలంగాణ ప్రజల గుండెచప్పుడుగా పేరు తెచ్చుకోవడం సాదాసీదా నాయకులకు సాధ్యమవుతుందా అంటూ పలువురు పేర్కొన్నారు.

అన్న మల్లు అనంత రాములు రాజకీ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని , కమ్యూనిస్టుల కంచుకోట మధిరని యోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసిన యోధుడు %ౌ%. తాను ఎమ్మెల్సీగా వ్యూహాత్మక విజయం సాధించిన నాటి నుంచి మొదలైన తన రాజకీయ ప్రస్థానం, ఆ మధిర నియోజకవర్గం లో రాజకీయ సమీకరణలు ఎటు మారిన , అంతిమంగా ఆ మార్పు తనకు అనుకూలంగా మారింది.. తన రాజకీయ చతురతతో చిన్న వయసులోనే వైయస్ రాజశేఖర్ రెడ్డి మనసు గెలిచిన మొనగాడు విక్రమార్క%ౌ% ఆ తరువాత మారిన ప్రణామాలు పార్టీని నిలబెట్టేందుకు సీఎల్పీ నేతగా, ప్రతిపక్షంలో ఉండి నిర్మాణాత్మకమైన పాత్ర పోషించారు. ఆయన డిప్యూటీ సీఎం కావడం ఆయన నిత్య పరిశ్రమ కష్టపడే తత్వం కారణం కావచ్చు.. కానీ ఆయన డిప్యూటీ సీఎం కావడం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ,ముఖ్యంగా మదిర నియోజకవర్గ ప్రజలకు కచ్చితంగా అదృష్టం అని చెప్పవచ్చు.

పదవిలోకి రాగానే సాగర్ ఎడమ కాలువ పరిధిలో మూడవ జోన్ లో ఉన్న మధిర ప్రాంతాన్ని రెండవ జోన్ లోకిమార్పించిన ఘనుడు.. సీతారామ ఎత్తిపోతల ద్వారా వైరా చెరువుకు లింకు కెనాల్ తెచ్చే భగీరథ ప్రయత్నం చేస్తున్న అభివృద్ధి ప్రదాత మన భట్టి విక్రమార్క అని మధిర నియోజకవర్గ ప్రజలు తమ అభిమాన నాయకుడిని ఆరాధిస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నామని కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి తమ వంతుగా అందరం కృషి చేస్తామని ఈ సందర్భంగా బోనకల్ మండల నేతలు కార్యకర్తలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండబాల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, గాలి దుర్గారావు, సుధీర్ బాబు, సుబ్బారావు, భద్రూ నాయక్, సైదా నాయక్, జనప్రియ కుమార్, బంధం శ్రీనివాసరావు, అలాగే పార్టీలో చేరిన ముఖ్య నాయకులు చావా వెంకటేశ్వరరావు, పోటు వెంకటేశ్వర్లు, మోర్ల మహేశ్వర రావు ,మరీదు శ్రీను ,మోర్ల శ్రీను , మంద హైమావతి , పలువురు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరికలు..

### సంకినేని రవీంద్రరావు.. బిజెపి రాష్ట్ర నాయకులు..

తుంగతుర్తి సెప్టెంబర్ 8(జనం సాక్షి)

కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీ లో ప్రజలు పెద్ద ఎత్తున చేరుతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని. రవీందర్ రావు అన్నారు సోమవారం మండల పరిధి లోని కర్విరాల గ్రామంలో కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల నుండి దాదాపు 100మంది పైగా యువకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరారు సందర్భంగా పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. దేశాభివృద్ధి ఒక్క బీజేపీ పార్టీతోటే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి.జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు, ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు...ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎల్లబోయిన బిక్షం, పూసపల్లి శ్రీనివాస్, గాజుల మహేందర్, ఉప్పుల లింగయ్య, పెండం యాదగిరి, నెల్లూరి ప్రకాష్,బోనగిరి రాజు, వెలుగు సోమయ్య,వెలుగు నరసయ్య, వగలగాని నగేష్,వెలుగు శ్రీకాంత్, వెలుగు మధుసూదన్, వెలుగు లోకేష్, మోర రాజశేఖర్, కుక్కల వీరేష్, కుక్కల నాగరాజు, వెలుగు మురళి,శాగంటి వినోద్,శాగంటి చంటి, వెలుగు మధు, వెలుగు వెంకన్న, వెలుగు భీమయ్య, వగలగాని వెంకన్న, దిలీప్ పలువురు బిజెపి పార్టీలో చేరారు.



## నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ చెల్లింపులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ లకు అప్పగించవద్దు

### టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎల్.పద్మ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ లకు అప్పగించడాన్ని విరమించుకోవాలని టియుసీఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎల్. పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్ లో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని అన్నారు.పీఎం మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం,ఆవశ్యకత ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సంవత్సరానికి 12వేల రూపాయల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ రంగ కార్మికులకు క్లెయిమ్ చెల్లింపులను ప్రవేట్ ఏజన్సీ లకు ఇవ్వడాన్ని వ్యతిరేకించాలని,సహజ మరణానికి 5 లక్షలు, పెళ్లి, డెలివరీ గిఫ్ట్ లకు లక్ష రూపాయల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని,ఖాళీలను భర్తీ చేసి, పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, ఉపాధ్యక్షులు గులాం, కోశాధికారి ఐతరాజు వెంకన్న, సభ్యులు సాహెబ్ హుస్సేన్, పుప్పాల అంజయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ఉద్యోగ సంఘాలకు దక్కిన రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ ప్రాజెక్టు

### ఖమ్మం జిల్లా ఉద్యోగుల సంబరాలు

**ఖమ్మం, (జనంసాక్షి):**

ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సొంత ఇంటి కలలను నిజం చేస్తూ, రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ ప్రాజెక్టు విజయవంతంగా ఉద్యోగ సంఘాల హౌస్ బిల్డింగ్ సొసైటీకి దక్కింది. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ను బిడ్ దాఖలు చేసి దక్కించుకున్నారు. ఈ ప్రాజెక్టును దక్కించుకోవడానికి ఖమ్మంలోని వ్యాపారవేత్తలు ముమ్మర ప్రయత్నాలు చేయడంతో తీవ్రమైన పోటీ ఏర్పడటంతో ఉద్యోగులు ఆందోళన గురయ్యారు కానీ వ్యాపారవేత్తలతో సామరస్యంగా చర్చలు జరిపి ఈ ప్రాజెక్టును దక్కించుకోవడంతో ఉద్యోగులు సంబరాలతో మునిగితేలారు. బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని, ఆనందోత్సాహాలతో ఈ విజయాన్ని జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు నాయకత్వంలో, ఈ ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులకు గర్వపడేలా రూపొందుతోంది. ఈ సందర్భంగా, ఖమ్మం జిల్లా వ్యాపారవేత్తలు సానుకూలంగా సహకరించినందుకు ఏలూరి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

**ప్రాజెక్టు విశేషాలు:**

- ఎనిమిది టవర్ల సముదాయం:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్, నాన్–గెజిటెడ్, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, బ్యాంక్, ఎల్ఐసి, సింగరేణి, కేటీపీఎస్, హెవీ వాటర్ ప్లాంట్, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ ఉద్యోగులందరికీ కేటాయింపు.

- ఆధునిక సౌకర్యాలు: క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ ఎయిర్ థియేటర్.
- సరసమైన ధర: చదరపు అడుగు కేవలం రూ. 2500/–కే!
- అనూహ్య స్పందన: ఇప్పటికే 250 మంది ఉద్యోగులు ఎన్రోల్మెంట్ చేసుకున్నారు.

టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, "ఈ ప్రాజెక్టు ఖమ్మం జిల్లా మధ్యతరగతి ఉద్యోగుల సొంత ఇంటి కలలను నెరవేర్చే గొప్ప అవకాశం. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల కమ్యూనిటీకి ఆదర్శంగా నిలిచేలా ఈ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేస్తాము అని తెలిపారు.

ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు గౌరవ మంత్రుల సహకారంతో ఈ ప్రాజెక్టు ఖమ్మం జిల్లా ఉద్యోగ సంఘాలకు దక్కిందని ఖమ్మం జిల్లా వ్యాపారవేత్తలు ఈ ప్రాజెక్టుకు సానుకూలంగా సహకరించినందుకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఉద్యోగులు, వ్యాపారుల మధ్య సౌహార్ద సంబంధాలు కొనసాగాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ ప్రాజెక్టు ఖమ్మం జిల్లా ఉద్యోగులకు స్థిరమైన నివాస సౌకర్యం కల్పించే లక్ష్యంతో రూపొందించబడి ఉద్యోగుల కలలు నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కట్టా కిషోర్, విజయ్ కుమార్, టీఎన్జీవో జిల్లా సెక్రటరీ కొణిదెన శ్రీనివాస్, ట్రెజరర్ వెంకన్న,రాష్ట్ర కార్యదర్శులు జైపాల్,బాలకృష్ణ, టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, వేలాద్రి, ఎంపీడీవో సంఘ అధ్యక్షులు మల్లెల రవి, ఖమ్మం నగర అధ్యక్షులు ప్రభాకరాచారి టీఎన్జీవో కార్యవర్గం, టీజీవో కార్యవర్గం, తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు, ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు , లలితకుమారి, మృదుల, ఆంజనేయులు, సుధాకర్ పాల్గొన్నారు.

# బీకేయంయు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి

**వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఎండి జానీమియా**




**మునుగోడు సెప్టెంబర్ 08(జనంసాక్షి):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేయంయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మునుగోడు మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. తదనంతరం తహసిల్దారు కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి జానీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను,కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని 2 లక్షల 70 వేల కోట్లు కేటాయించాలని,200 రోజులు పని దినాలు కల్పించి రోజువారి వేతనం 700 రూపాయలు ఇవ్వాలని,పట్టణ ప్రాంతంలోని మున్సిపాలిటీలో కూడా ఉపాధి హామీ పనిని విస్తరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పని ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించాలనీ,సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని,ఎస్సీ ఎస్టీ,బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై,బడుగు బలహీన వర్గాల మహిళ లపై జరుగుతున్న దాడులను, అత్యాచారాలను అరికట్టాలని, రాష్ట్ర ప్రభుత్వము ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు జరిపి వ్యవసాయ కార్మిక కుటుంబాలకు 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. 2016 రూపాయల పెన్షన్ 4016, 4016 రూపాయల పెన్షన్ 6016 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ కార్మికులు 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలని, మహిళ లకు గృహలక్ష్మి పథకం అమలు చేసి నెలకు 2500 ఇవ్వాలని, పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని,ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న వారికి ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలని, వ్యవసాయ కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే 25 లక్షలభీమా వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉప్పునూతల రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు గోస్కొండ లింగయ్య,రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురుజ రామచంద్రం, సురికి చలపతి, మారయ్య, నాయకులు కైలాష్, యాదయ్య, బొజ్జలక్ష్మి, పందుల ముత్యాలి, పందుల ధనమ్మ, మేడి దుర్గమ్మ,ఎర్పుల ధనలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



**జిల్లాస్థాయి తైక్వాండో చాంపియన్షిప్ -2025 పోటీల్లో సత్తా చాటిన గుర్రంపోడ్ లిటిల్ చాంపియన్స్ స్కూల్, విద్యార్థులు**

**గుర్రంపోడు : సెప్టెంబర్ 08 (జనంసాక్షి)** ఆదివారం నల్గొండ లో జరిగిన జిల్లాస్థాయి తైక్వాండో చాంపియన్షిప్ – 2025 పోటీల్లో లిటిల్ చాంపియన్స్ స్కూల్, గుర్రంపోడ్ విద్యార్థులు సత్తా చాటారు. సబ్ జూనియర్, జూనియర్ కేటగిరీలలో బంగారు, వెండి మరియు కాంస్య పతకాలను సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ పోటీల్లో పతకాలను సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్ వెంకన్న, కదారి స్వామి, పిఈటీ నరేష్ మాస్టర్ నాగిళ్ల రమేష్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** అర్హులైన వారందరికీ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.సోమవారం సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయం, సూర్యాపేట తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో, మండలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన వారికి ఇవ్వకుండా ఉండటం వల్ల నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుతున్నాయని అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు తవ్విన రోడ్లను సరిగా పూడ్చని కారణంగా రోడ్లు మొత్తం గుంతలమయమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సూర్యాపేట పట్టణ శివారు ప్రాంతాల ప్రజలు నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు.పట్టణంలో వీధి కుక్కలు, కోతుల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పై సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, కొప్పుల రజిత, ఎలుగూరి గోవిందు, మద్దెల జ్యోతి, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి చిట్లింకి యాదగిరి, రూరల్ మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు మేకనబోయిన సైదమ్మ, మండది రాంరెడ్డి, నాగిరెడ్డి, శేఖర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాగేందర్ రెడ్డి,లింగయ్య, వీరారెడ్డి, అంజయ్య, సత్తయ్య,సత్యం,లింగయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.




**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భముగా ఉపాధ్యాయులకు ఘన సన్మానం చిన్నబడి పూర్వవిద్యార్థులు**

**మునుగోడు సెప్టెంబర్ 08(జనంసాక్షి):** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా చిన్న బడి పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులందరినీ ఘనంగా శాలువాలతో సన్మానించారు.(1999– 2000)ఐదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు మాట్లాడుతూ చిన్న బడి ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధించే రీతిని,పూర్వ విద్యార్థులు అంటే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు మాత్రమే గుర్తుకొచ్చేఈ రోజుల్లో చిన్న బడి పాఠశాలలో చదివిన ఐదవ తరగతి పూర్వ విద్యార్థులు మేము సైతం అంటూ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ పొందిన ఉపాధ్యాయిని అపర్ణను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. తదనంరం ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ఘనంగా శాలువాలతో సన్మానించారు.ఈ కార్య క్రమం లో పూర్వ విద్యార్థులు రెడ్డిమల్ల వెంకటేష్, దుబ్బ పురుషోత్తం,కంచర్ల సందీప్,రెవెల్లి భగవంతు, పందుల నరసింహా, పందుల రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తండా ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

**పాదయాత్రలో సీపిఐ నేతల డిమాండ్**




**సంస్థాన్ నారాయణపురం. సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** సంస్థాన్ నారాయణ పురం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం నుండి మేళ్లచెరువు తండాకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు .తండా నుండి పాదయాత్ర ప్రారంభించిన వెంటనే స్కూలుకు వెళ్లే విద్యార్థులు పాదయాత్రలో పాల్గొంటామని సిపిఐ నాయకుల వెంట నడిచారు. పూర్తిగా అధ్వానంగా మారిన రోడ్డు వల్ల తమ గ్రామానికి బస్సుతో పాటు ఆటోలు కూడా రావడం లేదని ప్రతిరోజు ఐదు కిలోమీటర్ల నడిచి వెళ్లేందుకు ఇబ్బందులకు పడుతున్నామని చిన్నారులు తెలిపారు. ఈ పాదయాత్ర ను తహసిల్దార్ కార్యాలయం వరకు చేపట్టి సిపిఐ నాయకులు తహసిల్దారుకు వినతి పత్రం అందజేశారు. రోడ్డుతో పాటు అంగన్వాడి సెంటర్, మంచినీటి సౌకర్యం కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. మేళ్లచెరువు తండాకు రోడ్డు సౌకర్యం కల్పించే వరకు తమ పోరాటాన్ని ఆపమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చన గోని గాలయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గిరిజన రైతుల భూ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తహసిల్దార్ ను కోరారు.ఎన్నికల ముందు ఓట్ల కొరకు అమలు గాని హామీలు ఇచ్చి హామీలు నీటి మూటలుగానే మిగిలాయని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, నాయకులు పొట్ట శంకరయ్య,పట్టణ కార్యదర్శి పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య, పందుల యాదగిరి, సింగపంగ మల్లయ్య, ఎర్రోళ్ల లింగయ్య, దుబ్బాక సంజీవ, ఎమ్మెల్యే గాలయ్య,గడ్డం యాదగిరి, తండ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**కొండా అనసూర్యమ్మ సేవలు మరువలేనివి**

**కోదాడ, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** తమ్మర గ్రామానికి చెందిన కామ్రేడ్ కొండా అనసూర్యమ్మ ,కమ్యూనిస్టు పార్టీ కి చేసిన సేవలు మరువలేనివని కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ లు అన్నారు,అనసూయమ్మ నివాస గృహములో సోమ వారం సంస్మరణ నిర్వహించారు. ఈ సభకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అనసూయమ్మ కమ్యూనిస్టు పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆమె మరణం తమ్మర గ్రామ శాఖకు తీరని లోటన్ని నాయకులు గుర్తు చేశారు. గ్రామములో వారి కుటుంబం అంతా కమ్యూనిస్టు పార్టీ ఆశయాలకు కట్టుబడి పనిచేసే కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు అనసూయమ్మ కూడా తుది శ్వాస వరకుపార్టీ ఆశయాలు కట్టుబడి జీవించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తమ్మర గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ విశ్రాంతి ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ రావు సిపిఐ నాయకులు పోతురాజు సత్యనారాయణ, గొట్టిముక్కల కోటి నారాయణ, తమ్మర గ్రామపంచాయతీ మాజీ వార్డు నెంబర్లు బంకా కరుణ, కొండా వెంకటరమణ, సయ్యద్ నాగుల మీరా, నిడిగొండ రామకృష్ణ, కుమారులు కొండా వెంకటేశ్వర్లు, యశోద, కొండా జాలయ్య, కొండా కోటేశ్వరరావు వెంకటరమణ, చిన్నం రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి చదువు కన్నా ప్రవర్తనే ముఖ్యం

తల్లిదండ్రులు ఆలోచించాలి..

పిల్లలకి బడిలో భయం లేదు.. ఇంట్లో భయం లేదు..

పిల్లల్లో మంచి మార్పు కేవలం ఉపాధ్యాయులతో సాధ్యం

నేటి పరిస్థితుల్లో ఉపాధ్యాయ దండన ఉండాల్సిందే

విద్యార్థులను సక్రమమైన మార్గంలో పయనింప చేసేది ఉపాధ్యాయుడే

గురువును గౌరవించని సమాజం వినాశనానికి దారితీస్తుంది..

ప్రమాదపు అంచున విద్యార్థి లోకం..

ఆవేదనతో, ఆలోచనతో..

ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కోదాడ టౌన్,కె. శివ శంకర్..



**కోదాడ, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే పాఠశాలలో విద్యార్థుల హెయిర్ స్టైల్ పై, వారి నడవడికపై ఎన్నిసార్లు హెచ్చరించినా, వారిప్రవర్తనలో మార్పు రావడం లేదు. ఉపాధ్యాయులు చూస్తూ, ఏమిచేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. తల్లిదండ్రులకు తమ పిల్లలపై శ్రద్ధ, నియంత్రణ లేకపోతే ఇలానే తయారవుతారు.క్రమశిక్షణ మాటలతో రాదు. కొద్దిపాటి దండన, భయభక్తులు ఉంటేనే వస్తుంది.పిల్లలకి బడిలో భయంలేదు.

ఇంట్లో భయం లేదు.అందుచేతనే సమాజం ఈరోజు భయభ్రాంతులకి గురి అవుతున్నది.

వాళ్ళే ఈ రోజుల్లో రౌడీలుగా తిరుగుతున్నారు.

అభం ,శుభం తెలియని వాళ్ళని పొట్టన పెట్టుకుంటున్నారు.ఆ తర్వాత పోలీసు వారి చేతుల్లో పడి కోర్టులలో శిక్షలకి గురవుతున్నారు.

గురువుని గౌరవించని సమాజం వినాశనానికి గురవుతుంది.ఇది నిజం.గురువంటే భయం లేదు మరియు గౌరవం లేదు. ఇక చదువు, సంస్కారం ఎట్లా వస్తుంది.కొట్టొద్దు!తిట్టొద్దు! బడికి రానివాడ్ని ఎందుకు రావట్లేవు అని అడగొద్దు! చదవాలని, హోమ్ వర్క్ అని, కొట్టినా తిట్టినా టీచర్లదే తప్పు

5వ తరగతి నుండే హెయిర్ స్టైల్స్ , చినిగిన జీన్స్ ,గోడల మీద కూర్చోవడం. వెళ్ళే వారిని వచ్చే వారిని కామెంట్స్ చేయడం. అరేయ్ సార్ వస్తున్నారురా! అని అంటే, వస్తే రానియ్ అనే పరిస్తితి దాపురించింది. దరిద్రం ఏంటంటే, కొంతమంది తల్లి దండ్రులే మావాడు చదవకున్నా ఏమి కాదు, మావాడిని మాత్రం కొట్టవద్దు అంటున్నారు.ఇంకొక విషయం ఏమిటంటే ఎవరు బాబు నీకు కటింగ్ చేయించినది అంటే మా నాన్న సార్ అంటున్నారు.పెన్ను ఉంటే పుస్తకం ఉండదు, పుస్తకం వుంటే పెన్ను వుండదు. కొనరు, తెచ్చుకోరు. భయం ఉండాలని రెండు దెబ్బలు వేద్దామంటే ఎటునుంచి పోయి ఎటువస్తాదో అని భయం. ఇవన్నీ చూస్తుంటే పిల్లల కంటే సార్లకే భయం ఎక్కువగా వుంది.కొట్టకుండా, తిట్టకుండా, భయం లేకుండా చదువు వస్తుందా.!

భయం లేని కోడి బజారులో గుడ్డు పెట్టిందంట!

అలానే ఉంది నేటి పిల్లల వ్యవహారం.

స్కూల్లో తప్పుచేసినా కొట్టకూడదు, తిట్ట కూడదు, కనీసం మందలించ కూడదు ప్రేమతో చెప్పాలట.ఇదెలా సాధ్యం! మరి సమాజం ఎందుకు అలా చేయదు? మొదటి తప్పేకదా అని ఊరుకుంటుందా?మంచి నేర్పేవాళ్ళకి (పాఠశాలలో) హక్కులుండవు. ప్రవర్తన మార్చుకో అని టీచర్ చిన్నప్పుడే కొడితే నేరం. వాడు పెద్దయ్యాక అదే తప్పు చేస్తే మరణం.తల్లిదండ్రులకు నా మనవి. పిల్లల్లో మార్పు కేవలం ఉపాధ్యాయుల తోనే జరుగుతుంది. ఎక్కడో ఒకటో అరో ఒకరిద్దరు టీచర్లు చేసిన తప్పులకు, అందరి ఉపాధ్యాయులకు ఆపాదించవద్దు. 90 శాతం టీచర్లు పిల్లలు బాగుండాలనే వ్యవహరిస్తారు.

ఇది యదార్థం. ఇకనైనా ప్రతీ చిన్న విషయానికి టీచర్లను నిందించవలదు. మేము చదువుకునే రోజుల్లో కొంతమంది టీచర్లు మమ్మల్ని కొట్టేవారు.అయినా ఏనాడు మా పేరెంట్స్ వచ్చి టీచర్లను నిలదీయలేదు. మా బాగు కోసమే అని అనుకునేవారు.ముందుగా తల్లి దండ్రులు టీచర్ అంటే గౌరవం, భయం ఉండేటట్లు పిల్లలకు మానసిక తర్ఫీదు ఇవ్వాలని మనవి. తల్లి తండ్రులు ఒక్కసారి మీ పిల్లల భవిషత్ పై ఆలోచించండి..పిల్లలు చెడిపోవడానికి స్నేహితులు, ఫోన్లు, మీడియా 60 % , కానీ 40% మాత్రం తల్లి దండ్రులే.పిల్లల్ని గారాబం శృతిమించితే మొత్తానికే నష్టం వస్తుంది.. పిల్లల పట్ల మనం పాటిస్తున్న అజ్ఞానం, మూఢ నమ్మకాలు, స్వార్థం, అతి ప్రేమ వారిని చాలా వరకు బద్ధకస్తుల్ని చేస్తూ వారిని నాశనం చేస్తున్నారు.ఇప్పటి తరం 70% పిల్లలు..తల్లిదండ్రులు కారు, బండి శుభ్రం మంటే తుడవరు.మంచి నీళ్ళు, పాలు, కిరాణా సరుకుల కోసం బయటికి వెళ్ళమంటే వెళ్లరు.లంచ్ బ్యాగ్ లు, స్కూల్ బ్యాగులు శుభ్రం చేసుకోరు.కనీసం ఇంటి దగ్గర చిన్న చిన్న పనులలో సహాయం చేయరు.రాత్రి 10 గంటలలోపు పడుకుని, ఉదయం 6 లేదా 7 గంటలలోపు నిద్ర లేవరు.గట్టిగా మాట్లాడితే ఎదురు తిరగబడి సమాధానం చెబుతారు.తిడితే వస్తువులను విసిరి కొడతారు. ఎప్పుడూనా దాచుకోమని డబ్బులు ఇస్తే మనకు తెలియకుండా ఐస్ క్రీమ్స్, కూల్ డ్రింక్స్ , నూడుల్స్, ఫ్రెండ్స్ కి పార్టీలు, ఫ్రెండ్స్ కోసం గిఫ్ట్ లు కొనుగోలు చేస్తున్నారు.

మైనర్ పిల్లలకి బైక్లు ఇవ్వడం వారు ఆక్సిడెంట్లకు చేయడం కేసులలో ఇరుక్కోవడం ఆడపిల్లలు అయితే తిన్న కంచం కూడా కడగటం లేదు.ఇల్లు ఊడ్చుమంటే కోపాలు వచ్చేస్తున్నాయి.అతిథులు వస్తే కనీసం గ్లాసేడు మంచి నీళ్ళు ఇవ్వాలన్న ఆలోచనలేని అమ్మాయిలు కూడా ఉన్నారు.20 సంవత్సరాలు దాటినా చాలామంది ఆడపిల్లలకు వంట చేయడం రాదు.బట్టలు పద్ధతిగా ఉండాలంటే ఎక్కడలేని కోపం వీరికి.కల్చర్, ట్రెండ్, టెక్నాలజీ పేరిట వింత పోకడలు.వారిస్తే వెర్రి పనులు.మనమే పిల్లలచేత అవన్నీ చేయించడం లేదు.పై వాటికి కారణం మనమే. ఎందుకంటే మనకు అహం,పరువు మరియు ప్రతిష్టలు అడ్డొస్తున్నాయి.చూసేవాళ్ళకు మనం మంచి హోదాలో ఉండాలి. రిచ్ లుక్, స్టేటస్ మెయింటైన్ చేయాలి అని భ్రమలో ఉన్నాం.గారాబంతో పెరిగిన వారు మధ్యలో మారమంటే మారడం అస్సలు జరగదు..

వారిని కష్ట పెట్టమని కాదు ఇక్కడ చెప్పేది కష్టం గురించి తెలిసేలా పెంచండి.కష్ట%శీ%, డబ్బు, సమయం, ఆరోగ్యం విలువ తెలియకపోతే.. వారికి జీవితం విలువ తెలియదు.ప్రేమతో, గారాబంగా మనం చేస్తున్న తప్పుల వలన కొందరు యువత 15 ఏళ్లకే ప్రేమ – దోమ అనటం,సిగరెట్స్, మందు, బెట్టింగ్, డ్రగ్స్, దొంగతనాలు, రేప్ లు, హత్యలు చేస్తున్నారు.లి మరికొంతమంది సోమరిపోతులా తయారవుతున్నారు.. అభినయాలు కనపడటం లేదు, అణకువగా ఉండటం రాదు, సంస్కృతి, సంప్రదాయాలు పట్టించుకోవడం లేదు..ఇలాగే ఉంటే కొంత కాలానికి తల్లి దండ్రులను గౌరవించే పద్ధతి కూడా లేకుండా పోయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు..భార్యకు వంట వండటం సరిగా రాదని నేటి యువత బిర్యానీలు, కర్రీ పాయింట్ ల వెంట పడుతూ చిన్న వయసులోనే గ్యాస్టిక్ అల్సర్, గాల్ బ్లాడర్ స్టోన్స్ , కిడ్నీ స్టోన్ ల బారిన పడుతున్నారు..మరొక ఫ్యాషన్ ఏమిటంటే పెరుగు మజ్జిగ తీసుకుంటే వాంతులు చేసుకోవడం. కొన్ని ఆహార పదార్థాలు ఎంత ఆరోగ్యకరమైన కూడా వాళ్లకు అనవసరం.కాలేజీ పిల్లలయితే సరిగ్గా ఒక పిడికిలి పట్టేంత టిఫిన్, లంచ్ చిన్న బాక్సు రైస్.. చాలామంది ఫ్రూట్స్ అసలు తినరు.గర్భవతులైన తరువాత వారి బాధలు వర్ణనా తీతం. టోటల్ మెడిసిన్ మీద డిపెండ్ అవడం, 100 లో 90 మంది సిజేరియన్ ద్వారా పిల్లల్ని కంటున్నారంటే వారి శారీరక పటుత్వం ఎంత పడిపోయిందో ఆలోచించండి. అలా ఉంటే పుట్టే పిల్లలు కూడాఏదో ఒక జన్యులోపంతో పుడుతున్నారు..

3వ తరగతి పిల్లాడికి సోడాబుడ్డి లాంటి కళ్ళద్దాలు.5వ తరగతి వారికి అల్సర్, బీపీలు.

10 వ తరగతి దాటేలోపు ఎన్నో ఆరోగ్య సమస్య లొస్తున్నాయి..వీటన్నికి కారణం మనం. మన పిల్లలను సరైన పద్ధతిలో పెంచక పోవడమే. అందుకే తల్లి దండ్రులు మారాలి. రేపటి సమాజానికి ఏమి నేర్పుతున్నామో ఒక్కసారి ఆలోచన చేయండి. సంస్కృతి సాంప్రదాయం అంటే ఏమిటి..కేవలం గుడికి , దర్గా లకు వెళ్లి పూజలు, ప్రార్థనలు చేసి మన సంస్కృతి సాంప్రదాయం అని పిల్లలకు అలవాటు చేస్తున్నాము. అది మాత్రమే కాదు. సాంప్రదాయం అంటే అలా అనుకోవడం కొంత పొరపాటు..పిల్లలకు.బాధ్యత మర్యాద గౌరవం కష్టం నష్టంఓర్పు సహనం దాతృత్వం ప్రేమ అనురాగం సహాయం సహకారం నాయకత్వం మానసిక ధృఢత్వం కుటుంబ బంధాలు అనుబంధాలు దైవ భక్తి, దేశ భక్తి కొంచెం కష్టమైనా సరే ఇవి తప్పక చిన్న వయసులోనే పిల్లలకు అలవాటు చేయాలి..మంది కోసం బ్రతకద్దు మన ఆరోగ్యం, మన ఆనందం కోసం బ్రతుకుదాం.ఇవన్నీ అలవాటు అయితే ఆరోగ్యం, మానసిక పరిస్థితి, సామాజిక స్పృహ, ఉత్తమ జీవన విధానం వారికి అందించిన వారమవుతాం.. భావితరాల పిల్లల కోసం ,పిల్లలను మార్చే బాధ్యత మన అందరిపై కలదు.చదివిన వారందరి విన్నపం... దయచేసి మీ మిత్రులకు బంధువులకు షేర్ చేయండి.ఈ మేసేజ్ చదివి అందరూ మారిపోతారు అని నేను అనుకోవడం లేదు.కనీసం ఒక్కరు అయిన మారుతారని ఉద్దేశంతో ఈ మేసేజ్ పెడుతున్నాను.

# సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి ఎమ్మెల్యే కోరం

## ఎమ్మెల్యే కోరం కనకయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించినమల్లి బాబు యాదవ్



ఎమ్మెల్యే కోరం కు కేక్ తినిపిస్తున్న మేకల మల్లి బాబు



**కామేపల్లి,సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** ఇల్లందు నియోజవర్గం ఎమ్మెల్యే కోరం కనకయ్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్న ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ కామేపల్లి మండల మాజీ జడ్పిటిసి సభ్యుడు మేకల మల్లి బాబు యాదవ్ వారితో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు యువకులు వివిధ సంఘాల నాయకులు భారీ ఎత్తున ఇల్లందు నియోజవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యేకు,వారి సతీమణి లక్ష్మి కి శాలువా కప్పి బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని టపాసులు పేలిచారు ఆనందోత్సాహాలతో పండుగలాగా సంబరం జరుపుకున్నారు.ఈ సందర్భంగా సోమవారం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తిగా రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొంది ఎమ్మెల్యేగా ఉన్న కోరం ఒకసారి, జడ్పీ చైర్మన్ గా,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను శాసించి వివాదరహితుడుగా, నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మా అన్న కనకయ్యకు తెలంగాణ ప్రజల ఆశయాలతో ముందుకు వెళ్తూ కుల ఆరాధ్య దేవత సమ్మక్క సారలమ్మ తల్లి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని, ఇంకా ఉన్నత పదవులు అలంకరించాలని,ఎమ్మెల్యే పదవికి వన్నెతెచ్చిన వీరుడుగా అందుబాటులో తనదైన శైలి లో ప్రజా సమస్యల పట్ల సుదుర్ఘ చర్చ జరిపి తమకు న్యాయం జరిగేటట్టు చూసుకుంటూ ఎనలేని విజయాలు సాధించాడు ఎమ్మెల్యే లేని సందర్భంలో వారి సతీమణి లక్ష్మి ప్రజలతో మేమేకమై అందుబాటులో ఉంటూ నేనున్నానని భరోసానిచ్చే ఎత్తి లక్ష్మీబాయి అని. సోదర భావంతో మాకు అన్నదండలుగా సోదర భావంతో లక్ష్మీ బాయి ఉంటున్నారని,వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లుగా మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్,భూక్య నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాద్,శీలం పుల్లయ్య బాధావత్ నాగరాజు గుగులోతు రవి మేకల మల్లికార్జున రావు ఇల్లందుఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరంకు కేక్ కట్ చేసి తినిపించారు మల్లి బాబు యాదవ్ ఎమ్మెల్యేకు,సతీమణి లక్ష్మి కి పూలదండ శాలువా తో కప్పి బొకే ఇచ్చి వారి అభిమానాన్ని చాటు కున్నారు స్వీట్ పంచుకునారు వివాదరహితుడుగా, నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఘనత మా అన్న కనకయ్యకు దక్కిందని వారు తెలిపారు బడుగు సాంబమూర్తి, మండల రాము,భార్గవ్, దానియేలు, ఎస్.కె.జానీ,పి ఎ.రాజేష్ మేకల శ్యామ్, తాటి బిక్షం,బొడ్డు లక్ష్మీనారాయణ.సాయి తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# మణుగూరు ప్రజావాణికి ఆర్జీల వెల్లువ

## సమస్యలను పరిష్కరించాలని తహాసిల్దార్ అధికారులకు ఆదేశాలు





**మణుగూరు, సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** మణుగూరు మండలంలో నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదులు వినతులు వచ్చాయి. సోమవారం మండల తహాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆర్జీలను తహాసిల్దార్ అద్దంకి నరేష్ స్వీకరించారు.ఇవాళ ఐదు వినతులు వచ్చాయి ఇందులో మణుగూరు నుంచి బీటీపీఎస్ కు వెళ్ళే రహదారి పునరుద్ధరణ పనులు చేపట్టాలి. కాశీనకుంట చెరువు వరద దాటికి నిండి గ్రామాలు నీట మునిగాయి చెరువుకు గండి లేదా తూము పెట్టాలని కోరారు. మణుగూరు స్టేట్ బ్యాంక్ మేనేజర్ ను నియమించాలి, సంతోష్ నగర్ కు చెందిన జి .విజయ్ వికలాంగుల పెన్షన్ కోసం దరఖాస్తు, సమితి సింగారం కు చెందిన రావూరి వెంకమ్మ, దుర్గ ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



# సింగరేణి డైరెక్టర్ గా నియమితులైన తిరుమల రావుకు సన్మానం

**టేకులపల్లి, సెప్టెంబర్ 8(జనంసాక్షి):** సింగరేణి కాంగ్రెస్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ గా మోకాళ్ళ తిరుమలరావు నియామకంతో ఆదివాసి గిరిజన నాయకులు హర్షం వెలిబుచ్చుతూ వారి స్వగృహంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీ గిరిజనుడిగా కంపెనీ చరిత్రలో మొట్ట మొదటి కంపెనీ డైరెక్టర్ స్థాయి పదోన్నతిప్పొందడం పట్ల ఆదివాసి గిరిజన జాతికే ఎంతో గర్వంగా ఉందని ఉద్ఘాటించారు.ఈ సందర్భంగా వారు కంపెనీ పేరుప్రతిష్టలు సాధిస్తారని మనసుపూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమములో టీఎస్ ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ శ్రీనివాసరావు, జిల్లా అధ్యకులు పాయం ఆనందరావు, కుంజ కృష్ణ రాష్ట్ర కార్యదర్శి, చాపల రమేష్ బాబు, గోగ్గల నాగేశ్వరావు, మోకాళ్ళ మోహనరావు, గలిగా రాంబాబు, మాడే బుచ్చయ్య, కల్తీ రామకృష్ణ, సనప కోటేశ్వరరావు తుద్దుందెబ్బ జిల్లా అధ్యక్షులు, రాంప్రసాద్, ధరబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత జిల్లాలకు వెళ్తున్న జిపిఓలను

# సన్మానించిన రెవెన్యూ అధికారులు

**టేకులపల్లి, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్స్ గా పని చేస్తూ జీపీఓ లుగా వారి సొంత జిల్లాలకు వెళుతున్న రాజశేఖర్, వీరస్వామి, వెంకటేష్, అరుణ, శిరీష, విజయ, ప్రసాదులను తహసిల్దార్ వీరభద్రం ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవిన్యూ సిబ్బంది వారిని ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ వారు పని చేసినంత కాలం అందరికీ సహకరిస్తూ విధులు సక్రమంగా నిర్వహించారని అన్నారు. వారి సేవలు మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని, వారి వారి జిల్లాలో కూడా అదే మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు.







## ఘనంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య

# జన్మదిన వేడుకలు

**టేకులపల్లి, సెప్టెంబర్ 8(జనంసాక్షి):** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలను టేకులపల్లి మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య దేవా నాయక్, బేతంపూడి సొసైటీ అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, బండ్ల రజిని శ్రీనివాస్,ఈది గణేష్, ఇస్లావత్ రెడ్డి నాయక్, నర్సింగ్ లక్ష్మయ్య, కాలే ప్రసాద్ రావు, వాసాల తిరుపతి, గడ్డం మధు రెడ్డి, మాలోతు రాందాస్, ఉల్లోజి ఉదయ్, భానోత్ రవి, భూక్య సర్దార్, ముచ్చ సుధాకర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

బోడు రోడ్డు సెంటర్లో ఎమ్మెల్యే కు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బోడు రోడ్డు సెంటర్ లోని సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు, ఎమ్మెల్యే అభిమానులు ప్రత్యేకంగా ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి మోహన్ రావు, గజ్జల రామ్ శేఖర్, రామకృష్ణ, నోముల భానుచందర్, తోటకూరి శ్రావణ్ కుమార్, రాయల ప్రశాంత్,తోటకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్సిడి ప్రోగ్రాం లో ఆన్లైన్ నుండి ఏఎన్ఎం లను తొలగించాలి

**చంద్రుగొండ, ఆగస్టు 8(జనంసాక్షి):** ఎన్సిడి ప్రోగ్రాం లో ఆన్లైన్ల నుండి ఏఎన్ఎం లను తొలగించాలని కోరుతూ చంద్రుగొండ ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం చెందిన ఏఎన్ఎంలు ప్రభుత్వ వైద్యాధికారి వెంకట ప్రసాద్ కు మెమోరాండం అందజేశారు. ఏఎన్ఎం ల ద్వారా స్క్రీనింగ్ టెస్ట్ లతోపాటు ఆన్లైన్లో రిపోర్టులు తయారు చేయు పనుల ద్వారా తమపై ఒత్తిడి పెరిగిందని వాటి నుండి మమ్ములను తొలగించాలని ఏఎన్ఎంలు రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేయడానికి చంద్రుగొండ మండలం నుంచి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని ఒత్తిడి వలన రోజుకు 10 నుంచి 12 గంటలకు పనిచేయాల్సి రావడంతో తమకు బిపి షుగర్ తదితర వ్యాధులకు గురవుతున్నామని వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని ఎన్సీడీ ప్రోగ్రాం నుండి తమను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు శ్రీదేవి, పుల్లమ్మ, రాధా, సుజాత, సక్కుబాయి, లక్ష్మి దేవి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి మండల కేంద్రంలో

# లంబాడీ ఆత్మగౌరవ భారీ ర్యాలీ

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన తెగల మధ్య గొడవను తెర దించాలి

### టేకులపల్లి లంబాడి జెఏసి





**టేకులపల్లి, సెప్టెంబర్ 8(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండల కేంద్రం లో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ లంబాడి జేఏసీ ఆధ్వర్యం లో సోమవారం టేకులపల్లి మండల మహా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ భూక్య లాలు నాయక్, మూడ్ హుస్సేన్ నాయక్, ధరావత్ ప్రేమ్చంద్ నాయక్ ఆధ్వర్యంలో సేవ ఘడ్ సేవాలాల్ మహారాజ్ గుడి నుండి ఎంపీడీఓ కార్యాలయం వద్ద చేరుకొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ లంబాడీ ఆత్మగౌరవ ర్యాలీని ఉద్దేశించి ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర జాక్ నాయకులు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండు గిరిజన తెగల మధ్య నేలకొన్న గొడవలను రాష్ట్ర ప్రభుత్వం తెరదించాలని 1976లో చేర్చబడ్డ ఎస్టి ఉప తెగలు (లంబాడి, ఎరుకల, యానది, ఆంద్)తెగల పేర్లను సుప్రీంకోర్టుకు సమర్పించాలని కోరారు. రాజకీయ లబ్ది కోసమే లంబాడీ గోండు,కోయ తెగల మధ్య చిచ్చు పెడుతున్న రని వారి ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, గుగులోతు రాజేష్ నాయక్, భూక్యా రవి రాథోడ్, బానోత్ కిషన్ నాయక్, బానోత్ రామా నాయక్, మాలోత్ సురేందర్ నాయక్, బోడా పుణ్య నాయక్, భూక్యా పాపా నాయక్, బాదావత్ సురేష్ నాయక్, బుక్య సైదులు నాయక్, రమేష్ నాయక్, భూక్య కిషోర్ సింగ్ నాయక్, వాంకుడోత్ హాతిరాం నాయక్, మంగీలాల్ నాయక్, గణేష్ మహారాజ్, కిషన్ నాయక్, మూడ్ అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

### జీఎస్టీ తగ్గింపు బిసామాన్య పేద ప్రజలకు ఊరట

### భాజపా మునుగోడు మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య

**మునుగోడు సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ మునుగోడు మండల అధ్యక్షులు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జానయ్య మాట్లాడుతూ నిత్యవసర సరుకులు,ఆహార పదార్థాలపై పన్ను18శాతం నుంచి12శాతం వరకు,5 శాతం నుండి 0శాతం మేర వారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించి అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా పనిచేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు,ఈ పన్నుల శాతాన్ని తగ్గించడం వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలకు చాలా మేలు జరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల నాయకులు సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అన్ని దానాల కన్నా నీళ్ల దానం గొప్పది

- ప్రజల దహం తీర్చేందుకు ప్రత్యేక కృషి
- జాస్తిపల్లి బీసీ కాలనీలో హ్యాండ్ బోరు ఏర్పాటు
- ప్రారంభించిన కొత్తగట్టు ఎలీషా శ్రీనివాస్



**కామేపల్లి,సెప్టెంబ 7 (జనంసాక్షి):** మండల పరిధిలోని జాస్తిపల్లి గ్రామం బి సి కాలనీ లో యునైట్ వన్ సేవ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి హ్యాండ్ బోరును ఆదివారం ప్రారంభించారు.కాలనీవాసు లకు తాగునీటి సౌకర్యార్థం హ్యాండ్ బోర్ వేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ కె.ఎలీషా శ్రీనివాస్, మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు వేసిన హ్యాండ్ బోర్ ను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తత్తోర అందరి దాహం తీరుతుందని పేర్కొన్నారు రూతు,యునైట్ వన్ సేవ సొసైటీ ప్రెసిడెంట్ కె.నీల్ కుమార్,సెక్రటరీ కె.నిరంజన్, గ్రామ పెద్ద లు దేవండ్ల రామకృష్ణ, ఆనందరావు, నాగయ్య,గుండ్ల రమేష్, రాంబాబు, ఖమ్మంకు చెందిన సందీప్,రఘు,కాలనీ వాసులు పాల్గొన్నారు.కాగా హ్యాండ్ బోరు ఏర్పాటు చేసి తాగునీటి సదుపాయం మెరుగు పరిచి నందుకు యునైట్ వన్ సేవ సొసైటీకి వారికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కల్లూరు మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్





**కల్లూరు సెప్టెంబర్ 08(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కల్లూరు మండలంలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు.కల్లూరు మండలం-పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాదిరాజు అన్నం రాజు మాతృమూర్తి మాదిరాజు సరస్వతి ఇటీవల మృతి చెందగా ఆమె దశదినకర్మ కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమానికి హాజరైన డాక్టర్ మట్టా దయానంద్ కీర్తిశేషులు సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కల్లూరు మండలం లింగాల గ్రామానికి చెందిన పత్రిక విలేఖరి వేము మోహన్ బాబు ఇటీవల ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న డాక్టర్ దయానంద్ పార్టీ శ్రేణులతో కలిసి లింగాల గ్రామం చేరుకొని మోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అకాల మృతి చెందిన విలేఖరి మోహన్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా వాత్యా నాయక్ తండా కు చెందిన కాంగ్రెస్ నాయుకులు బానోతు శంకర్ తండ్రి బానోతు హుస్సేన్ మృతి చెందిన సమాచారం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, ఆలకుంట నరసింహారావు, కొండ పల్లి శ్రీమన్నారాయణ, మర్సకట్ల బాలశౌరి, మచ్చ వెంకటేశ్వరరావు, భూక్య శివకుమార్ నాయక్, గుడిద బిక్షం బాబు, బానోత్ పంతులు , పలువురు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే మోసాలకు కేరాఫ్ అడ్రస్ : లింగాల కమల్ రాజు

- యువతను సవంత్సరానికి 2 లక్షల ఉద్యోగాల పేరుతో మోసం





**మధిర, సెప్టెంబర్ 08 జనంసాక్షి:** మధిర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యువజన విద్యార్థి సంఘ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంకు ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి పేరుతో యువతను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, బిఆర్ఎస్ పార్టీనే ఈ రాష్ట్రానికి శ్రీరామరక్షా అని కమల్ రాజు అన్నారు. సోషల్ మీడియా వారియర్స్ యూత్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తాము అని చెప్పి జాబ్ క్యాలెండర్ ప్రకారం ప్రతి నెల నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి నిరుద్యోగికి నిరుద్యోగ భృతి ఇస్తామని చదువుకుంటున్న యువతులకు స్కూటీలు ఇస్తాము.

అని ఇలా ప్రతి రంగాన్ని మోసం చేసింది అని ఈ విషయాన్ని యువతకు నిరుద్యోగులకు గ్రామ గ్రామాన తెలియపరిచి ముఖ్యంగా యువతులకు నిరుద్యోగులకు చేసిన మోసం తెలియజేస్తాము అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మధిర ఎ ఎం సి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మధిర మండల రైతు సంఘం మాజీ కన్వీనర్ చావా వేణు, మధిర మండల టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, మధిర మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ వైవి అప్పారావు, మధిర శివాలయం మాజీ అధ్యక్షులు వంకాయలపాటి నాగేశ్వరరావు, మధిర మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కోన నరేందర్ రెడ్డి, వంగవీడు మాజీ ప్రెసిడెంట్ బొగ్గుల వీరారెడ్డి, కృష్ణాపురం మాజీ ప్రెసిడెంట్ బుర్రి బాబురావు, పల్లపాటి కోటేశ్వరరావు, ఆయిలూరి ఉమామహేశ్వర్ రెడ్డి, మధిర పట్టణ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సర్వేష దిల్లు, పరిశ శ్రీనివాసరావు, ఆళ్ల నాగబాబు, కందుకూరి నాగబాబు, చీదిరాల రాంబాబు, అబ్దుల్ ఖురేషి మండలంలోని ఆయా గ్రామాల యూత్, సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.




## సీఎం రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ , ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి చిత్రపటాలకు పాలాభిషేకం

**కల్లూరు సెప్టెంబర్ 08 (జనంసాక్షి)** కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల ప్రమాద బీమా లేబర్ ఇన్సూరెన్స్ స్కీం కింద ఆరు లక్షల నుంచి 10 లక్షలకు, సాధారణ మరణానికి లక్ష 30 వేల నుంచి 2 లక్షల వరకు భీమా పెంచడం పట్ల భవన నిర్మాణ కార్మికులు, హమాలీ కార్మికులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు ,తాపీవర్కర్స్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. కార్మికుల కుటుంబాలకు భరోసాగా ప్రభుత్వ తీసుకున్న నిర్ణయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వేల్పుల రవి, ఉపాధ్యక్షుడు మల్లాది బసవయ్య, ప్రధాన కార్యదర్శి, షేక్ మహబూబ్ అలీ, కోశాధికారి రాందాస్, మల్లికార్జున్, ఆర్గనైజర్, ఆశీర్వాదం, గౌరవ సలహాదారులు, ఎస్ కే జానీ, ఎం పిచ్చిరెడ్డి, బి రామదాసు, బాలస్వామి, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్.కె ఉస్మాన్, షేక్ తురాబు అలీ, వజీర్ మియా, ఎస్కే జానీ మియా,పలు సంఘాలకు చెందిన హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## రైతులు అందరికీయూరియా సకాలంలో పంపిణీ



**మధిర, సెప్టెంబర్ 08 జనంసాక్షి:** దెందుకూరు సొసైటీ నందు యూరియా అమ్మకాలను మధిర రూరల్ ఎస్సై లక్ష్మి భార్గవ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ దెందుకూరుసొసైటీ తెలంగాణ రాష్ట్ర మరియు ఆంధ్ర రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నందున యూరియా ను తెలంగాణ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు ఎవరైనా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకో వడం జరుగుతుందని, న రైతులందరూ క్యూ పద్ధతులు పాటించిసొసైటీ వారికి సహకరించాలని కోరారు. అలాగే సొసైటీ %జజుూ%, నెలకుదుటి వెంకటేశ్వరరావుగారి తో మాట్లాడుతూ రైతు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని యూరియా కట్టలు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టించుకునే వారు లేక అంధకారంలో పల్లెలు

## జి.పి జిల్లా కార్యదర్శి డి ప్రసాద్

**టేకులపల్లి, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** మండలంలో పలు గ్రామపంచాయతీలలో పట్టించుకునే వారు లేక వీధిలైట్లు లేక పల్లెలు అంధకారంతో ఉన్నాయని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి ప్రసాద్ అన్నారు. ఇన్చార్జిలే పంచాయతీలకు బాసులు కావడం మూలాన పలు గ్రామపంచాయతీలలో వీధిలైట్లు లేక అంధకారం అలుముకున్నదని అన్నారు.వర్షాకాలం కావడంతో పాములు ఇతర విషపురుగులు గ్రామాల పుర వీధులలో స్వైర విహారం చేస్తున్నాయని ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళనలతో ప్రజలు కాలం వెలదీస్తున్నారని అన్నారు. అధికారులు స్పందించి వీధి లైట్లు ఏర్పాటు చేయాలని ప్రసాద్ ఒక ప్రకటన లో కోరారు.గ్రామ పంచాయతీలలో వీధిలైట్లు ఏర్పాటు చేసి అంధకారాన్ని తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే స్పందించి గ్రామపంచాయతీ లలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, లేనియెడల ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ప్రసాద్ హెచ్చరించారు.

# రైతులకు యూరియా కొరతను నివారించి, సకాలంలో అందించాలి

## సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ



**రామన్నపేట, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** రైతులకు యూరియా కొరతను నివారించి, సకాలంలో అందించాలని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలో సిపిఐ పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు యూరియా కొరతను నివారించాలని ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం తహసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ, రైతు సంఘం నాయకులు ఎర్ర బిక్షపతి లు మాట్లాడుతూ గత పదిహేను రోజులుగా వర్షాలు కురుస్తూ పంటకి పురుగులు పట్టాయని, వాటి నివారణకు యూరియాను తగిన సమయంలో సరఫరా చేయకపోవటం మూలంగా పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని, తద్వారా రైతుల పెట్టుబడి కూడా చేతికి రాక రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏవో కారణాలు చెప్తూ యూరియాను సకాలంలో అందచేయక రైతులను ఇబ్బందుల పాలు చేస్తోందని, రైతులకు బడ్జెట్ కేటాయించడం కాదని, వాటిని అమలు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని, వెంటనే రైతుల యూరియా సమస్యను నివారించి వారు నష్టపోకుండా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, గంగాపురం వెంకటయ్య,వీరమల్ల వెంకటయ్య, పెండెం రవీందర్, ఏనూతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా పాలకుర్తి



**తుంగతుర్తి సెప్టెంబర్ 8 (జనంసాక్షి)** తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా పాలకుర్తి శ్రీకాంత్ ఎన్నికయ్యారు ఈ మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన తెలంగాణ సంస్కృతిక కళాకారుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సాంస్కృతిక సారథి కళాకారుల సమస్యల పరిష్కారం కోసం సంఘం కృషి చేస్తుందని, రాష్ట్రస్థాయిలో హక్కుల సాధన కోసం మా జిల్లా కమిటీ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతుందని, కళాకారుల కష్టసుఖాల్లో తోడుగా నిలిచి, వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పల్లెల రాములు, ఉపాధ్యక్షులుగా ఒంటెపాక ప్రియాంక, సహాయ కార్యదర్శి. గడ్డం ఉదయ్, కోశాధికారి పాక ఉపేందర్, గౌరవ సలహాదారులు, మాగి శంకర్, ఈర్ల సైదులు టీం లీడర్స్, కాటి నాగరాజు, పల్లెల లక్ష్మణ్, గంట బిక్షపతి, ఈర్ల సైదులు, వేముల శ్రావణ్, మేడిపల్లి వేణు, చల్లా లక్ష్మి, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, మేడి ఇంద్రజ, మేడి ప్రియదర్శిని, నెమ్మాది స్రవంతి, ములకలపల్లి మల్లమ్మ, సిరి పంగి రాధ, పోతరాజు శిరీష,తదితరులు పాల్గొన్నారు.



# మర్రిగూడ మోడల్ స్కూల్ హాస్టల్‌కు మహర్దశ..

మర్రిగూడ మాజీ జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి అధ్యక్షతనఈ సమావేశం ఏర్పాటు చేశారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధి కమిటీ స్కూల్ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను చర్చించి సిద్ధం చేశారు. గతంలో పాఠశాలలో జరిగిన అవినీతి అక్రమాలపై కూడా చర్చించారు. త్వరలో పనులను ప్రారంభిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు మేతరి యాదయ్య, కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాస శేఖర్, నక్క శ్రీనివాస్ యాదవ్, కోడల అల్వాల్ రెడ్డి, మేకల జగన్ మోహన్ రెడ్డి, బాయికాడి కొండల్, మార్నిని ప్రశాంత్, పాక నగేష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వెంకటేశం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అట్టడుగు కులాలపై అగ్రవర్ణాల ఆధిపత్యం నశించాలి

## కొర్ర చందు నాయక్‌సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

**దేవరకొండ, సెప్టెంబర్ 08(జనం సాక్షి):**అట్టడుగు వర్గాలు ఎంత ఉన్నతమైన స్థాయిలో ఉన్న అగ్రకులాల ఆధిపత్యంలో ఉద్యోగాలు నిర్వహించలేని పరిస్థితిలో ఇబ్బందికరమైన వాతావరణం సృష్టిస్తూ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర చందు నాయక్ అన్నారు. పట్టణ కేంద్రంలో సేవాలాల్ బంజారా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో శుక్రవారం నాడు మీనాక్షి చౌరస్తాలో నెలకొన్న సంఘటన పై తీవ్ర అసహనం వ్యక్తపరిచారు. ఒక గిరిజన మహిళ అధికరిగా ఉండడం వల్లనే కావాలనే అగ్రవర్ణాల వారు వారితో క్షమాపణ కోరడం ఎంతవరకు సబబుఅని అన్నారు. అగ్రవర్ణాలు అట్టడుగు కులం లో ఉన్న వారిపై అనునిత్యం దాడులు, దౌర్జన్యాలు చేస్తూ ఇలాంటి అవహేళన కార్యక్రమాలకు నాందిపోసే విధంగా ముందుకు నడుస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అట్టడుగుల కులాలపై అగ్రవర్ణాల అధి పత్యం నశించాలని, భారీ ఎత్తున అగ్రవర్ణాల కు వ్యతిరేకంగా పట్టణంలో నిరసన ఉంటుందని,ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గిరిజన లంబాడి సంఘాలుహాజరై విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హరి నాయక్, రాజు,రామునాయక్,శంకర్ నాయక్,సంఘా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ నిర్మాణం అభినందనీయం

స్థలాన్ని అందించిన దాతలను ఆయన అభినందించారు ఈకార్యక్రమంలో స్థలదాత ఎగ్గడి సత్యమయ్య నీలమ్మ,కోహన్స్ సంస్థ హెచ్ఆర్ వెంకటరమణ,మాజీ సర్పంచులు మేకపోతులు పిచ్చయ్య, నారాయణ సునీత శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాజేష్ ముదిరెడ్డి,యాట ఉపేందర్, షఫివుల్లా, డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్, బెల్లంకొండ శ్రీరాములు, మేకపోతుల సుందర్,దాసరి మట్టయ్య, గంగారపు సురేష్, కుందూరి వెంకటరెడ్డి, యాదగిరి, సురేష్, సలీం, షకీల్, సిద్దు, ఏక్ బాల్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన నూతన భవన నిర్మాణానికి విరాళం

**హాలియా, సెప్టెంబర్ 8 జనం సాక్షి**

హాలియా షిరిడి సాయిబాబా మందిరంలో అన్నదాన నూతన భవన నిర్మాణానికి నాగార్జునసాగర్ లోని రైట్ బ్యాంకులో విమానయాన సంస్థ ఆధ్వర్యంలో పైలెట్లకు శిక్షణ ఇస్తున్న సాయి భక్తురాలు సాయి... మమత వారి నాన్నపేరు పై ఒక లక్ష రూపాయలు స్థల కొనుగోలులో తన భాగస్వామ్యం ఉండాలని సోమవారం నగదుగా ఒక లక్ష రూపాయలు దేవాలయానికి విరాళం అందసినట్లు సాయిబాబా గుడి చైర్మన్ తేలపోలు శేఖర్ తెలిపారు. హాలియా షిరిడి సాయిబాబా మందిరంలో అన్నదాన నూతన భవన నిర్మాణమునకు సంకల్పించగా దానిలో భాగంగా ఈ మధ్యనే ఒక కుంట స్థలాన్ని దాతల సహకారంతో కొనుగోలు చేయడం జరిగినదని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సక్రు నాయక్, శివకుమార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ తోటే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

## చింతకుంట్ల వెంకన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్..

**తుంగతుర్తి సెప్టెంబర్ 8 (జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ తోటే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందుతున్నాయని అన్నార. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. సన్న బియ్యం,200 యూనిట్ల విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ రైతు భరోసా లాంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అన్నారు. కాంగ్రెస్ మాటల



సర్కారు కాదని, చేతల సర్కార్ అని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెర వేరుస్తుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు దసరా కానుకగా బతుకమ్మ చీరలను పంపిణీ చేయనుందని తెలిపారు. గత ప్రభుత్వం నాసిరకం చీరలు పంపిణీ చేస్తే మహిళలు అట్టి చీరలను పొలాల దగ్గర చుట్టూ కంచె మాదిరిగా కట్టుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు. కానీ ప్రజా ప్రభుత్వంలో ఆడపడుచులకు ఒక్కో చీరకు సుమారు 800 రూపాయల ఖర్చు పెడుతూ ప్రతి ఆడబిడ్డ కు రెండు చీరలను దసరా కానుకగా ఇవ్వనుందని తెలిపారు. అదేవిధంగా మహిళలను మహిళ మహారాణులుగా చేయడమే లక్ష్యంగా డ్వాక్రా సంఘాల ద్వారా లక్షల రూపాయలను బ్యాంకు రుణాలుగా అందిస్తుందని తెలిపారు. ఇంత చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రిపై ప్రతిపక్షాలు అర్థరహితమైన ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అట్టి పార్టీలకు ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం




సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): రానున్న జడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికల దృష్ట్యా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్లపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కోరారు.సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం సూచన మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రచురణ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 6న జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలకు చెందిన ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా ప్రచురించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో 23 జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, 235 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలలో మొత్తం 6,94,815 మంది ఓటర్లు ఉన్నారని,1272 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ విషయంలో సెప్టెంబర్ 8న జిల్లా స్థాయి లో,మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగు తుందని పేర్కొన్నారు. ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా ఎంపిడిఓ లకి తెలియజేయాలని, సెప్టెంబర్ 9న అభ్యంతరాలు, రాజకీయ పార్టీల సూచనలు పరిష్కరించటం జరుగుతుందని అన్నారు. ఈ నెల 10న తుది ఓటరు జాబితాను పబ్లిష్ చేయటం జరుగుతుందని తెలిపారు.బిఎల్ఓలు క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం ఓటును బదిలీ చేయటం, తొలగించటం పకడ్బందీగా ఆమోదం తెలపటం జరుగుతుందని అన్నారు.చనిపోయిన ఓటర్ల వివరాలను మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు కుటుంబ సభ్యుల ఆమోదం తీసుకొని ఫారం -7 ద్వారా తొలగిస్తామని తెలిపారు.ఈ సమావేశం లో జడ్పి సీఈవో వి.వి.అప్పారావు, డిపిఒ యాదగిరి,జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష,డిఎల్పిఓ నారాయణరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు రాజేశ్వరరావు, నర్సింహా, అబీద్, గోపి, బిక్షం, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు,రమేష్, దేవిడ్ కుమార్, సైదులు,చంద్రశేఖర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీల సమావేశం

ఆత్మకూరు (ఎస్ )(జనంసాక్షి): 2025 ఎంపీటీసీ /జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించుటకు సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం వివిధ రాజకీయ పార్టీల ముఖ్య ప్రతినిధులతో ఎంపీడీవో హాసీం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశం లో ఎంపీటీసీ స్థానాలకు 85 పోలింగ్ స్టేషన్లను ముసాయిదా పబ్లికేషన్ చేయడం జరిగింది అట్టి పోలింగ్ స్టేషన్ల పై ఎలాంటి అభ్యంతరాలు రానందున ఫైనల్ చేయడం జరిగింది .ఇట్టి సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శాంతికుమార్, గౌస్, రామచంద్రారెడ్డి,సిపిఎం ఎల్ నాయకులు ఎస్.కె మహివాలి,సిపిఎం నాయకులు వై మల్లయ్య,మరియు బిజెపి నాయకులు చంద కృష్ణమూర్తి తదితరులు హాజరైనారు.



## స్థానిక ఎన్నికల ఓటర్ తుది జాబితా విడుదల

ఓటర్ జాబితావిడుదల చేసి సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఏ జానయ్య

పెన్ పహాడ్, సెప్టెంబర్ 08 (జనం సాక్షి) : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జెడ్పిటిసి ముసాయిదా ఓటర్ తుది జాబితా ఎంపీడీవో ఏ జానయ్య సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్తు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం గత నెల 31న స్థానిక సంస్థల ఓటర్ జాబితా పోలింగ్ కేంద్రాల ముసాయిదా,తుది జాబితాపై నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడివో,ఎంపీవోలు కసరత్తు పూర్తి చేశారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాల ఓటర్ జాబితా పోలింగ్ కేంద్రాల ముసాయిదా సోమవారం వెల్లడించారు. ఎన్నికల సంఘం ప్రచురించిన ఓటర్ జాబితా పోలింగ్ స్టేషన్ సంబంధించిన అభ్యంతరాలు ఉంటే ఈనెల 8న లిఖితపూర్వకంగా దరఖాస్తు అవకాశం కల్పించిన సంగతి తెలిసిందే వాటిని ఈ నెల తొమ్మిదో తేదీన పరిష్కరించి పదిన తుది వాటర్ జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలు 66 ఉన్నట్లు, ఓటర్ జాబితా వివరాలు మండలంలోని మొత్తం ఓటర్లు 34 వేల 77 ఉన్నారని అందులో పురుషులు 16,632, స్త్రీలు 17 445 మంది ఉన్నారని, ఎంపిటిసి స్థానాలు 11 జడ్పిటిసి స్థానం 01 కలిగి ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేశ్వర్ వివిధ పార్టీల రాజకీయ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు...

## టీపీటీఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా జె.నరసింహారావు

### టీపీటీఎల్ఎఫ్ సూర్యాపేట జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ నూతన అధ్యక్షులుగా జె.నరసింహారావు ఎన్నికయ్యారు.మొత్తం 21 మంది సభ్యులతో కూడిన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘ జిల్లా అధ్యక్షులుగా జె.నరసింహారావు,గౌరవ అధ్యక్షులుగా ఎండి.జానిమియా, కార్యదర్శిగా ఎం.వీరయ్య,కోశాధికారిగా డి.నాగమణి,సహాయ కార్యదర్శిగా బత్తిని శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా జెఎస్.బాబు,కమిటీ సభ్యులుగా సుజాత, నర్సయ్య, మల్లిఖార్జున్, కిరణ్, శేఖర్, ఉపేందర్, రాజు, కృష్ణను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఉపాధ్యాయుల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రతి ప్రైవేట్ ఉపాధ్యాయునికి హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు.ప్రతి ఉపాధ్యాయునికి సీనియార్టీ ఎన్రోల్మెంట్ తప్పనిసరి చేయాలని అన్నారు.50 సంవత్సరాలు దాటిన ప్రతి ఉపాధ్యాయునికి పింఛన్ కల్పించాలని ప్రభుత్వాలను కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలలో ప్రైవేట్ ఉపాధ్యాయులకు రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతామన్నారు.

## వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో గర్ల్స్ హైస్కూల్ కు సదుపాయాల కల్పన




హుజూర్ నగర్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి): వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో గర్ల్స్ హైస్కూల్ కు దాతలు ఊర వెంకయ్య ఇందిరా ద్వారా క్లాసులో రిపేరు నిమిత్తం 20,000 రూపాయలు, తొడుపునూరు శేఖర్ విజయలక్ష్మి ల ద్వారా కరంటు సామాను 18 వేల రూపాయలు, ఒరుగంటి రాజ్యలక్ష్మి నాగేశ్వరరావు వార్డు మాజీ కౌన్సిలర్ ద్వారా 10 కుర్చీలు, 300 మంది పిల్లలకు ఐడీ కార్డులు నిమిత్తము 18 వేల రూపాయలు ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి కి, వారి స్టాఫ్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, ఐపీసీ మిట్టపల్లి విజయభాస్కర్, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ సామా శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు, సెక్రటరీ వీరవెల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు, వనితా క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి, వెంకటేశ్వర్లు, ప్రవల్లిక, హరీష్, లీల, రమేష్, గీత, నిత్యశ్రీ, స్రవంతి, పావని, రాజేశ్వరి, శ్రీదేవి శ్రీనివాస్, జెడ్ సి రామ్ నరేష్, ప్రవీణ్, గోపి దయాకర్ , సతీషు , తదితరులు పాల్గొన్నారు.

## కందుల రాధమ్మ అకాల మరణం చాలా బాధాకరం

హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి): మండలంలోని అమరవరం గ్రామ తాజా మాజీ సర్పంచ్ గుజ్జుల సుజాత మాతృమూర్తి కందుల రాధమ్మ గుండెపోటుతో మరణం పొందటం చాలా బాధాకరమని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. సోమవారం రాధమ్మ పార్థివ దేహానికి మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుల రాధమ్మ గ్రామంలో చిన్న, పెద్ద, తేడా లేకుండా ప్రతి ఒక్కరితో ఎంతో మర్యాదగా నడుచుకుంటూ చాలా నిదారంభరంగా ఉంటూ ఎప్పుడు చూసినా ప్రశాంతంగా కనపడేదని వారు అన్నారు. అటువంటి మంచి వ్యక్తి ఈరోజు మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని అన్నారు. ఈ విపత్కర సమయంలో వారి భర్త శ%శీ%బిరెడ్డికి, వారి కుమారుడు రామకోటి రెడ్డికి ఇతర వారి కుటుంబ సభ్యులందరికీ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి, అన్నెం శిరీష కొండారెడ్డి, పత్తిపాటి రమ్య నాగరాజు, కీత జయమ్మ ధన మూర్తి, ఉస్తెల లింగారెడ్డి, కోలహాలం కృష్ణంరాజు, కాకుమాను ప్రకాష్, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్లు ఉస్తెల గురువారెడ్డి, మండల నాయకులు ఉస్తెల చిన్న లింగారెడ్డి, కట్ట సతీష్ కుమార్, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ



రామన్నపేట, సెప్టెంబర్ 8 (జనంసాక్షి): హైదరాబాదులో ఈ నెల 19, 20, 21 తేదీల్లో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ను సోమవారం జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్ మండల ఫోటోగ్రాఫర్స్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ కోసం సమిష్టి కృషి చేయాలని, ఎక్స్పో కు వచ్చి వృత్తిలో అధునాతన నైపుణ్యత పొందాలని, ఫోటో ట్రేడ్ ఎగ్జిబిషన్ లో ఫోటోగ్రాఫర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్లా హరి రెడ్డి , కోశాధికారి తునికి దశరథ ,జిల్లా ప్రచార కార్యదర్శి భాష మల్ల సంతోష్ కుమార్, మండల అధ్యక్షులు మేడబోయిన ఉపేందర్ ప్రధాన కార్యదర్శి నామని అశోక్ బాబు మండల గౌరవ అధ్యక్షులు రుద్ర గణేష్ గౌరవ సలహాదారులు నాగటి యాదయ్య, గోపగోని వెంకటరమణ, చింతల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు మొండి చెయ్యి చూపిన సర్కార్..

**తుంగతుర్తి సెప్టెంబర్ 8 (జనంసాక్షి)**
ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు అండగా ఉంటామని అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే మహిళలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కిందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు సోమవారం మండల కేంద్రంలో మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే ప్రజలకు మాయ మాటలు చెప్పారని అన్నారు కాంగ్రెస్ తీరా అధికారంలోకి వచ్చాక మహిళలకు ఇచ్చిన హామీలకు మొండి చెయ్యి చూపారని అన్నారు. మహిళలకు ఇచ్చిన దాదాపు అన్ని హామీలను తుంగలో తొకిందన్నారు. కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, మహాలక్ష్మి కింద నెలకు రూ.2,500, కాలేజీ విద్యార్థినులకు సూటీలు, ఒంటరి మహిళలు, వితంతువులకు పింఛను పెంపు వంటి హామీలేవీ అమలు చేయకుండా మొండి చెయ్యి చూపిస్తున్నదనీ మండిపడ్డారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకాన్ని సమర్థ వంతంగా అమలు చేసిందన్నారు. ఆడపిల్లల పెండ్లి సమయంలో పేద తల్లిదండ్రులకు ఆసరాగా నిలిచేందుకు ఠంఛనుగా ఖాతాల్లో రూ. 1,00,116 జమ చేసిందనీ గుర్తు చేశారు. అయితే తమకు అధికారం ఇస్తే అందుకు అదనం గా తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ గొప్పలకు పోయిందనీ,పెండ్లికి ముందే లగ్నపత్రిక చూపించి దరఖాస్తు చేసుకుంటే కల్యాణలక్ష్మి నగదు సాయం తోపాటు ఇందిరమ్మ కానుక కింద తులం బంగారం ఇస్తామని ప్రగల్భాలు పలికిందనీ కానీ తులం బంగారం ఊసే లేదనీ ఎద్దేవా చేశారు. దసరా కానుకగా బతుకమ్మ చీరలు ఇస్తానన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటి వరకు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకుంటే మహిళ లోకానికి క్షమాపణ చెప్పి స్థానిక సంస్థల ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహిళలు తాటి కొండ సోమలక్ష్మి, పులుసు ఇందిరమ్మ, పోలెపాక ఉపేంద్ర, గుగులోతు కాంతమ్మ, బొంకూరి విమల, రేగటి మంజుల,ఆకారపు మంజుల తో పాటు జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపిటిసి నరేష్ నాయక్,మండల నాయకులు తునికి సాయిలు, వీరోజీ నాయక్, పుణ్య నాయక్,కడారి దాసు, గుడిపాటి వీరయ్య, గుండగాని దుర్గయ్య, గడ్డం సోమేశ్, ,రాములు నాయక్. గుండగాని దుర్గయ్య. గునిగంటి యాదగిరి,తో పాటు వివిధ గ్రామాల మహిళలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

**దోమల నివారణకు చర్యలు చేపట్టాలి**

**ఎంపీడీవో సుజాత మండల స్పెషల్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి**

**హాలియా, సెప్టెంబర్ 8 జనంసాక్షి**
అనుముల మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సెక్రెటరీ ల సమావేశానికి ఎంపీడీవో సుజాత మండల స్పెషల్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి హాజరై మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులు.. వర్షాకాలంలో మన చుట్టూ ఉన్న పరిసరాలు వర్షాలతో వరదల ఉండుట వలన ప్రజలు దోమలు, పురుగులతో ఇబ్బందులు పడుతున్నారని.. కావున గ్రామంలోని ప్రతి గ్రామపంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో దోమల మందును పిచికారి చేయాలని ఆదేశించారు. నివారణ మార్గాలను ప్రజలు తెలియపరుస్తూ వారిని జాగృతం చేయాలని తెలిపారు. అదే విధంగా ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను, వీధులను శుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి ఇబ్బంది కలిగిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డాక్టర్లను సలహాలను అడిగి నివారణ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల గ్రామ సెక్రటరీలు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేళ్లచెరువు శివాలయంలో ఘనంగా గోపూజోత్సవము : చంద్రగ్రహణం సందర్భంగాప్రత్యేక పూజలు

**మేళ్లచెరువు సెప్టెంబర్ 8 (జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలోని శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలో చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి వరకు ప్రత్యేక రావు కేతు పూజలు నిర్వహించారు అనంతరం సోమవారం తెల్లవారుజామునే దేవాలయ శుద్ధి జరిపి స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం పూజా కార్యక్రమం, గోపూజోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం వితరణ దాత మేళ్లచెరువు చెందిన కర్నాటి సైదిరెడ్డి దంపతులు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో అన్నదాన కార్యక్రమంలో కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగం ఎస్సై పరమేష్ విద్యుత్ ఏఈ వెంకటేశ్వర రెడ్డి ఆర్ఐ జానకిరామ్ రెడ్డి దేవాలయ చైర్మన్ శాగం రెడ్డి శంబిరెడ్డి కార్యనిర్వణాధికారి నాగేల్ల శంబిరెడ్డి అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్ శర్మ ధనుంజయ శర్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# వీధి కుక్కల బెడదను నివారించండి

**జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి**

**హాలియా, సెప్టెంబర్ 8 జనం సాక్షి**
ప్రస్తుత పరిస్థితులలో ఏ గ్రామంలో, పట్టణంలో, వార్డులో చూసిన వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, వాటి వలన చాలామంది గాయపడుతున్నారని దీనివల్ల రేబిస్ వ్యాధి వచ్చే అవకాశం ఉన్నదని, కావున వీధి కుక్కల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, అవి దగ్గరకు వచ్చినప్పుడు కదలకుండా నిలబడి ప్రశాంతమైన స్నేహపూర్వక స్వభావంతో ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. హాలియా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి హాజరై మాట్లాడారు. వీధి కుక్కల కళ్ళలోకి ప్రత్యక్షంగా చూడరాదని, అవి దగ్గరకు వచ్చేటప్పుడు వెనుకకు తిరిగి పరిగెత్త రాదని, వీధి కుక్కలు కరిచినట్లయితే ఆ గాయాన్ని 5- 10 నిమిషాలు చల్లని నీటితో కడిగి కార్బాలిక్ యాసిడ్ కలిగిన సబ్బుతో శుభ్రం చేయాలని, కుక్క కాటును నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్ సలహా తీసుకొని టీకా కోర్సులను పూర్తిస్థాయిలో వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సైదులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో అవకతవకలు

**ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీష్**

**తిరుమలగిరి (సాగర్) సెప్టెంబర్ 08 (జనంసాక్షి):**
జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో మండలంలోని ఉపాధ్యాయుల ఎంపిక లో అవకతవకలు జరిగాయని నాగార్జునసాగర్ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీష్ ఆరోపించారు . ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు పాటించాల్సిన నియమాలను పాటించకుండా ,15 సంవత్సరాల కన్నా తక్కువ సర్వీసు ఉన్న ఉపాధ్యాయులను సైతం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం మండల విద్యాధికారి నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతుందని అన్నారు . సమాజంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవలసిన ఉపాధ్యాయులు , సంఘం బాధ్యులుగా ఉండి కూడా అర్హత లేకుండా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక కోసం దొడ్డిదారిన ప్రయత్నాలు చేసి ఎంపిక కావడం సరికాదన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ను జిల్లా విద్యాధికారి తప్పుదోవ పట్టించారని , ఈ విషయంపై తగు విచారణ చేసి వారి పైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ ,నరేష్, బ్రహ్మం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలంటూ ధర్నా

కోదాడ, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):1
గణేష్ ఉత్సవాలను ప్రారంభించిన బాలగంగాధర్ తిలక్, చత్రపతి శివాజీల ఫ్లెక్సీలను సిబ్బందితో తొలగించి అవమానించిన మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వహకులు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కోదాడ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కనగల నారాయణ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా విఘ్నేశ్వరుడు శోభాయాత్రకు స్వాగతం, వీడ్కోలు పలకడానికి ఏర్పాటుచేసిన వేదికలపై ఉత్సవ కమిటీ సభ్యులు, అఖిలపక్ష నాయకులు, హిందూ సంఘాలను సంప్రదించకుండా ప్రోటోకాల్ పాటించకపోగా విగ్నేశ్వరుడి ఫోటోతో కూడిన దేశ నాయకుల ఫ్లెక్సీని కాంగ్రెస్ నాయకుల మాటలు విని దౌర్జన్యంగా కమిషనర్ తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వారం రోజుల్లో బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగాచార్యులు, సీతారామిరెడ్డి, నవీన్, పుల్లారావు, సతీష్,నాగేశ్వరరావు, వీరబాబు, లక్ష్మణ్, యాద వేణు, మహేష్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు..



# స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి



**ఆత్మకూరు (ఎస్ )జనం సాక్షి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు వికలాంగులకు ఇచ్చిన హామీలువెంటనే నెరవేర్చాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు.సోమవారం ఆత్మకూరు (ఎస్) మండలం కందగట్ల గ్రామం లో వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి గ్రామ జెండా గద్దె ఆవిష్కరణ కార్యక్రమానికి రాజేష్ ముఖ్య అతిథి గా హాజరై జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి మరియు రాష్ట్ర, జిల్లా, మండలం నాయకులతో కలిసి సంఘం జాతీయ గౌరవ అధ్యక్షురాలు కీ"శే "గిద్దె భాగ్యమ్మ కి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జెండా గద్దెను ఆవిష్కరించి జెండాను ఎగరవేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు 4016 / పెన్షన్ 6000 కు పెంచుతామని, ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు 100% ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామని, రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను రాజస్థాన్,చత్తిష్ ఘడ్ రాష్ట్రాలో తమ కాంగ్రెస్ పార్టీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించిన మాదిరిగానే తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొని అనేక సభల్లో అనేక వేదికల మీద హామీల వర్షం కురిపించి వికలాంగుల ఓట్లను వేయించుకుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి అధికారంలో వచ్చి 20 నెలలు పూర్తయిన నేటికీ వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా వికలాంగుల సమాజాన్ని మోసం చేస్తున్నరని అన్నారు.ఈ కార్యక్రమం లో సూర్యాపేట జిల్లా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుంటి శివకుమార్, జిల్లా మహిళా నాయకురాలు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోగుల పద్మా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు భువనగిరి భద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి గ్రామస్తుల సహాయం



**సంస్థాన్ నారాయణపురం. సెప్టెంబర్ 8 (జనంసాక్షి)** సంస్థాన్ నారాయణపురం మండలంలోని శేరిగూడెం గ్రామానికి పెనువెల్లి సురేష్ గత రెండు నెలల క్రితం అనారోగ్యానికి గురై మృతి చెందారు. మృతునికి ఇద్దరు చిన్నారులు భార్య కలదు .నిరుపేద కుటుంబం కావడంతో వారికి గ్రామస్తులంతా కలిసి సమకూర్చిన రూ.47,000 రూపాయలు ఆర్థిక సహాయం సోమవారం అందజేసి మానవత్వం చాటుకున్నారు. అదేవిధంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కర్తల స్వామికి రూ.23,000 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

# జలీల్ పుర మసీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా భారీ ర్యాలీ



**భువనగిరి, సెప్టెంబర్ 8 (జనంసాక్షి)** భువనగిరి పట్టణంలో జలీల్ పుర మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుక ఈద్ మిలాద్-ఉన్-నబీ సందర్భంగా భక్తి గీతాలు శాంతి సందేశాన్ని అందిస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ ర్యాలీ జలీల్ పుర మసీదు నుండి ప్రారంభమై సమద్ చౌరస్తా, కుమ్మరి వాడ,నల్గొండ రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తా నుండి జలీల్ పుర వరకు కొనసాగింది . ర్యాలీలో చిన్న పిల్లల తో సహా వృద్ధులు పాల్గొని నారే తక్ బీర్ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన సభ ప్రాంగణం లో ప్రముఖ న్యాయవాది అబ్దుల్ రహీం అడ్వకేట్, మస్జీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచ మానవులకి శాంతి సందేశాన్ని ఇచ్చారని, ఇస్లాం అనేది శాంతి అని అ నాడు మొహమ్మద్ ప్రవక్త చెప్పారని ఇస్లాం మతం కాదని శాంతి సందేశం అని ఈ సందర్భంగా అన్నారు. ప్రతి పౌరుడు శాంతి ద్వారా మతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలని మహమ్మద్ ప్రవక్త సూత్రాలను ప్రతి పౌరుడు పాటించాలని ప్రవక్త సన్మార్గంలో నడవాలని ప్రపంచ మానవులకి మహమ్మద్ ప్రవక్త ఆదర్శమని అన్నారు. యువత వారి అడుగుజాడల్లో ప్రయాణించాలని కోరారు. ఈ రోజుల్లో మానవనియత విలువలు కనుమరుగు అయింది అని. మానవ విలువలను కాపాడి ప్రపంచ శాంతికి తోడ్పాటు అందించే విధంగా అందరూ జీవించాలని వారు కోరారు. అనంతరం ఖదీమ్ జామియా ఇస్లామియా అరెబియా పాఠశాలలో కంప్యూటర్ విద్యను నేర్చుకున్న విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించడం జరిగింది. అదేవిధంగా పోలీస్ శాఖ వారి నుండి ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినందుకు టౌన్ సిఐ రమేష్ ని మరియు ఇతర పోలీసు అధికారులను సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు ముష్టక్ చౌదరి, ఉపాధ్యక్షుడు ముస్తఫా ఖాద్రి, షకీల్, కార్యదర్శి కాజం అహ్మద్, జాయింట్ సెక్రెటరీ ఇక్బాల్ అహ్మద్, గఫర్ చౌదరి, సాదిక్ అలీ,సలవుద్దీన్, అమీరుద్దీన్, కోశాధికారి రహీముద్దీన్, ఉస్మాన్, వలి బాబా, సుజావద్దీన్, ఫహీం, గౌస్, టూఫీక్, ఖాదర్, సైఫులహో, అఫ్రోజ్, ఇల్యాస్,సమీర్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.







# తెలంగాణ బహుజన బతుకమ్మ కరపత్రం ఆవిష్కరణ




**మర్రిగూడ, సెప్టెంబర్ 8(జనంసాక్షి)** నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ బహుజన బతుకమ్మ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడు తెలగమల్ల లింగయ్య కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కోరే సాయిరాం మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన నాంపల్లి మండల కేంద్రంలో తెలంగాణ బహుజన బతుకమ్మ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన బతుకమ్మ రథసారథి విమలక్క పాల్గొంటారు. బహుజన బతుకమ్మ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కొలుకులపల్లి యాదయ్య , రెడ్డి మల్ల రాములు, గిరి స్వామి , జెట్టగోని శ్రీశైలం, జంగయ్య , బాణాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్గా సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**ఆత్మకూర్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి)** సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా మండల కేంద్రానికి చెందిన సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కోదాడ పట్టణంలో జరిగిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో జిల్లా కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అల్లం ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నామ నరసింహ రావులు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలో మాణిక్యరును గుర్తించి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. నా పై నమ్మకంతో చైర్మన్ గా ఎన్నుకున్నందుకు జిల్లా కమిటీ సభ్యులతో పాటు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కబడ్డీ సీనియర్ క్రీడాకారులు గుణిగంటి వెంకన్న బోళ్ల వెంకటరెడ్డి బలికొండ బిక్షం తదితరులు ఉన్నారు.



# బంటు కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు కృష్ణ మాతృమూర్తి బంటు బుచ్చమ్మ చనిపోవడం కుటుంబానికి తీరనిలోటని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం బంటు బుచ్చమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బంటు కృష్ణ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంటు బుచ్చమ్మ చిన్నతనం నుండి ఎన్నో కష్టాలు పడుతూ తన కుమారుడు కృష్ణను ఉన్నత చదువులు చదివించి తీర్చిదిద్దిన ఆమె చనిపోవడం ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ప్రాంతీయ గౌరవ సలహాదారులు చామల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రాలకు మరో జన్మ..

- ఒకరి నేత్రాలు..ఇద్దరు అంధులకు వెలుగులు..
- సిమ్స్ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ నరేందర్..
- నేత్రదాన పక్షోత్సవాల ముగింపులో మెడికోలకు అవగాహన
- సదాశయ ఫౌండేషన్ సేవలను కొనియాడిన ప్రతినిధులు..



**గోదావరిఖని, జనంసాక్షి :** మరణించినా..నేత్రాలకు మరో జన్మను పొందే అవకాశం ఉంటుందని, నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సిమ్స్ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్ అన్నారు.నేత్రదానం పక్షోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని సోమవారం సిమ్స్ మెడికల్ కాలేజీలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ...నేత్రదాన మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరూ స్వతహాగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేత్రదానాన్ని గొప్పదానంగా అభివర్ణించిన వైస్ ప్రిన్సిపాల్..సొసైటీకి మనమిచ్చే అత్యున్నత కానుకల్లో నేత్రదానం ఒకటన్నారు. నేత్రదానం చేసేవారి సంఖ్య చాలా తక్కువగా ఉందని, ఇప్పుడిప్పుడే ప్రజల్లో అవగాహన పెరుగుతోందని తెలిపారు. నేత్ర అవయవ శరీర దానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి సదాశయం ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా అభినందించారు. మెడికల్ స్టూడెంట్స్ నేత్రదానం ఆవశ్యకతపై అవగాహన పొందాలని సూచించారు. సదాశియ ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారానే మెడికల్ కాలేజీ విద్యార్థుల ప్రాక్టికల్స్ కోసం పలు పార్థివ దేహాలను దానం చేయించారని కొనియాడారు. జీజీహెచ్ ఆర్ఎంఓ దండే రాజు, అప్తమాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపికృష్ణ, మైక్రోబయాలజీ హెచ్ఓడీ డాక్టర్ ఓబులేష్ మాట్లాడుతూ... నేత్రదానంకు ముందుకు వచ్చే వారితోపాటు మరణించిన వారి నేత్రాలను విషాదంలో కూడా దానం చేసిన కుటుంబాల త్యాగం గొప్పదని కొనియాడారు.

తన మరణానంతరం కూడా నేత్రదానం చేస్తానని అప్తమాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపికృష్ణ ఎప్పటికప్పుడు వేదికపై ప్రకటించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు మాట్లాడుతూ 2008 నుంచి ఇప్పటి వరకు సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కృషికి ప్రజల్లో చాలా అవగాహన వచ్చిందన్నారు. ఇప్పటివరకు మరణించిన సుమారు 1,535 మంది నేత్ర దానం, 90 మంది అవయవ దానం, 152 మంది శరీర దానాలు చేసినట్లు వివరించారు.

పక్క రాష్ట్రాలు అవయవ దానాలపై అందిస్తున్న కృషి తరహాలోనే తెలంగాణ ప్రభుత్వం కూడా స్పందించి అవయవదానాలు చేసిన కుటుంబాలను గౌరవించి, అవయవ దాతకు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా మరణించిన వారి కార్నియాలను సేకరించే విధానం, కార్నియాలను నిల్వచేసే పద్ధతిపై ఎల్వీ ప్రసాద్ ఐబ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ అవగాహన కల్పించారు. దేశంలోనే అత్యధికంగా 50వేల కార్నియాలను ట్రాన్స్ ప్లాంటేషన్ చేసిన ఎల్వీ ప్రసాద్ ఐ-బ్యాంక్ సంస్థ గిన్నిస్ రికార్డ్ స్వంతం చేసుకుందని తెలిపారు. ఈ సందర్భంగా టెక్నీషియన్ ప్రదీప్నాయక్ను ఘనంగా సత్కరించారు. అనంతరం మెడికోలకు కరపత్రాలను, డోనర్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు మిట్ట సత్యం, మిట్టపల్లి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ రూరల్ సీఐ బన్సిలాల్‌పై చర్యలు తీసుకోవాలి..

**ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్‌కు ఎంవీ డ్రైవర్ల వినతీపత్రం...**



**గోదావరిఖని, జనంసాక్షి :** గణేష్ నిమజ్జనంలో విధులు నిర్వహిస్తున్న ఎం.వి.డ్రైవర్‌పై చెన్నూర్ రూరల్ సీఐ బన్సిలాల్ చేసిన దాడిన ఖండిస్తున్నామని, ఆయనపై చర్యలు తీసుకోవాలని సింగరేణి ఆర్జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్‌కు సోమవారం ఎంవీ డ్రైవర్లు వినతీపత్రం సమర్పించారు. భవిష్యత్‌లో ఇలాంటి చర్యలు జరుగకుండా చూడాలని కోరారు.ఎంవీ డ్రైవర్లను అకారణంగా దూషిస్తున్న చెన్నూర్ రూరల్ సీఐ బన్సిలాల్‌ను ఎందుకు తిడుతున్నావని ప్రశ్నించడంతో ఎంవీ డ్రైవర్ శ్రావణ్‌పై దాడిచేశారని పేర్కొన్నారు.సీఐపై సింగరేణి యాజమాన్యం తరుపున కేసు నమోదు చేయించాలని వారు డిమాండ్ చేశారు.రక్షణ కల్పించాల్సిన పోలీసులే దాడిచేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డ్రైవర్లు డిమాండ్ చేశారు.వినతీపత్రం ఇచ్చిన వారిలో ఎంవి డ్రైవర్లు వాసర్ల జోసెఫ్, కర్రావుల మహేష్, గందు శ్రావణ్, చెలుకలపల్లి శ్రీనివాస్, మేడి రామ్మూర్తి, కన్నం సత్యం, ఎం.ఉమాశంకర్, కురపాలు రమేష్, టి.కే.రవి, పి.వెంకటేష్, కొంద్ర అంజయ్య, కె.శ్యాం, కె.రాజేందర్, జే.కిషోర్ తదితరులు ఉన్నారు.

# జిల్లా బెస్ట్ టీచర్ అవార్డు-2025 గ్రహిత రవీందర్‌రెడ్డి..



**గోదావరిఖని, జనంసాక్షి :** 1990వ సంవత్సరంలో కోల్ బెల్ట్ ప్రాంతంలో గీతాంజలి హైస్కూల్ స్థాపించి 35 సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ ఎందరో విద్యార్థులను జాతి నిర్మాతలుగా, మేలి రత్నాలుగా తీర్చిదిద్దుతూ అహర్నిశలు కృషి చేస్తున్న గీతాంజలి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, గణిత బోధకులు కంది రవీందర్‌రెడ్డి విద్యారంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా పెద్దపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సోమవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతులమీదుగా జిల్లా విద్యాధికారి సమక్షంలో అవార్డు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు ప్రధానోపాధ్యాయులు, మేధావులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థిని, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉత్తములు..

**- కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ జమున-రవికుమార్..**

గోదావరిఖని, జనంసాక్షి : గురువు ప్రత్యక్ష దైవం అని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగండ్ల జమున-రవికుమార్ అన్నారు.గోదావరిఖనిలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో సోమవారం కళాశాల టీచర్స్-డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.చైర్మన్, డైరెక్టర్ ఇరువురు మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే ఉంటుందని, వారి ద్వారానే ఉత్తమ సమాజం తయారవుతుందని అన్నారు.విద్యార్థుల ఎదుగుదలే గురుదక్షిణగా భావించి ఉపాధ్యాయులు పనిచేస్తారన్నారు.అటువంటి గురువుల సేవలను స్మరించుకోవడం, వారిని సత్కరించడం గర్వకారణమన్నారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన ఉత్తమ అధ్యాపకుడు, మేధావి, పండితుడైన భారత తొలి ఉప రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినమైన సెప్టెంబర్ 5వ తేదీని ఆయన గౌరవార్థం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ వేడుకల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. పాటలు పాడారు. డాన్సులు చేశారు. ప్రేక్షకపాత్ర పోషించిన విద్యార్థులు విజిల్స్ వేస్తూ, కేరింతలు కొడుతూ అభినందనలు తెలిపారు.తమ అభిమాన గురువులను సత్కరించుకున్నారు.ఈ వేడుకలలో కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న, లెక్చరర్లు, అధిక సంఖ్యలో ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# జీడీకే.2వ గనిలో దొంగలు విఫలయత్నం..

## సింగరేణి అధికారులు రావడంతో పరార్..



గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి ఆర్జీ-1 ఏరియా పరిధి జీడీకే.2వ గనిలో దొంగలు విఫలయత్నం చేశారు.ఆదివారం రాత్రి షిఫ్ట్ సమయం (దాదాపు 11 నుంచి 12 గంటల)లోపు గనిలోని పాత టన్నెల్ నుంచి 22వ లెవల్ వరకు వచ్చి హల్‌చల్ సృష్టించారని తెలిసింది.కోల్ ట్రావెలింగ్ కేబుల్‌ను దొంగలించడానికి ఆరు నుంచి 8 మంది దొంగలు వచ్చారని సమాచారం.వచ్చిన దొంగలు విలువైన విలువైన కేబుల్‌ను పట్టుకెళ్లిన్నట్టు సింగరేణి కార్మికులు గుసగుసలాడుతున్నట్టు తెలుస్తోంది.గతంలో ఆడిట్ జరుగుతున్న సమయంలో కూడా సింగరేణి కార్మికులు పాత టన్నెల ద్వారం వద్ద నుంచి ముఖద్వారం నుంచి బయటకు వచ్చేవారని కొంతమంది కార్మికులు వాపోయారు.ఈ తతంగంలో కొంతమంది అధికారుల పాత్ర ఉందని మరికొంత మంది కార్మికులు అంటున్నారు.గతంలో కూడా ఈ గనిలోకి దొంగలు అనేకసార్లు విఫలయత్నం చేశారని తెలిసింది.ఇంత జరుగుతున్నా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోక పోవడంతో పలువురు విస్మయానికి గురవుతున్నారు.

**దొంగలు వచ్చింది వాస్తవం: సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి:**

జీడీకే.2వ గనిలోకి దొంగలు వచ్చింది వాస్తవమేనని సింగరేణి సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తెలిపారు.ఎలాంటి సింగరేణి సామగ్రి పోలేదన్నారు.విధుల్లో వున్న ఓ ఉద్యోగి ఈ విషయం తెలుపడంతో హుటాహుటిన జీడీకే.2వ గనికి చేరుకున్నామని.. ఆలోపే దొంగలు పరారయ్యారని ఆయన స్పష్టం చేశారు.

# గ్రామపంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలి: ఎంపీడీవో జానయ్య

**చెట్ల ముకుందాపురం గ్రామపంచాయతీలో రికార్డ్ పరిశీలిస్తున్న ఎంపీడీవో జానయ్య**



**పెన్ పహాడ్, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** గ్రామపంచాయతీ రికార్డులను పంచాయతీ కార్యదర్శులు సక్రమంగా నిర్వహించాలని ఎంపిడిఓ ఏ జానయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి మాట్లాడారు. గ్రామాలలోని ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామపంచాయతీ నుండి వారికి కావాల్సిన సేవలను అందించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం నుండి లబ్ధి పొంది పశు వుల కొట్టాలను నిర్మించుకున్న లబ్ధిదారుల నిర్మాణాలను, వన నర్సరీలోని నర్సరీ మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జానకి రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు....